నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం 27 ఫిబ్రవరి 2024 పేజీలు 6
ప్రకాశం బాపట్ల





## మద్యనిషేధంపై మాటతప్పిన జగన్‌రెడ్డి

హామీ ఇచ్చి అమలు చేయని ముఖ్యమంత్రి

మద్యంతో వ్యాపారం చేసే ఏకైక సీఎం జగన్ రెడ్డి

కల్తీ మద్యంతో అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

జగన్ పాలనలో యువత నిర్వీర్యం

తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: మద్య నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి మాట తప్పి మడమ తిప్పాడని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. అధికారం కోసం అమలు కాని హామీలను గుర్తించి ప్రజలను నిండాముంచిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా రాష్ట్రం అంధకారంలో మగ్గుతుందని రాష్ట్రంలో మళ్లీ వెలుగులు రావాలంటే ప్రగతి వెలుగుల బాటసారి చంద్రన్న తోనే సాధ్యమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్ మద్యం రేట్లను 3 రెట్లు పెంచాడన్నారు. 57 నెలల పాలన లో సుమారు రూ 2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా సమకూరిన లక్షకోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు మళ్ళించాడని ఆరోపించారు. నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారని, అందులో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారన్నారు. జగన్‌రెడ్డి నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగాయని ఆరోపించారు. రాబోయే 15 ఏళ్ళ పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి రూ.40 వేల కోట్లు అప్పు తెచ్చి తాడేపల్లి ప్యాలెస్‌లో దాచుకొన్నారని విమర్శించారు.

## వైకాపాను సాగనంపేందుకు మహిళలు సిద్ధం: ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: అసమర్థ వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపేందుకు మహిళలందరూ సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆయన సోమవారం ప్రకటన విడుదల చేశారు. మద్యం బ్రాండ్లతో జగన్‌రెడ్డి డబ్బులు పోగేసుకుంటుంటే పేద కుటుంబాలలో చావు డబ్బులు మోగుతున్నాయని అన్నారు. మద్యపాన నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మద్యం అమ్మకాలతో ప్రభుత్వాన్ని నడిపే దుస్థితికి వచ్చాడని, మద్యపానం నిషేధం పేరుతో మహిళలను దారుణంగా వంచించడమే కాక ఏకంగా రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అమ్మకానికి గేట్లు ఎత్తాడని దుయ్యబట్టారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా మద్యపానం అమలు చేయడానికి వీలు లేకుండా 15 సంవత్సరాల పాటు మద్యంపై వచ్చే ఆదాయాన్ని జగన్ అప్పుల కోసం తాకట్టు పెట్టాడన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో జగన్ రెడ్డి మద్యం అమ్మకాల్లో ఎందుకు డిజిటల్ కరెన్సీ అమలు చేయలేదని ప్రశ్నించారు. నగదు చెల్లింపులు అయితే తేలిగ్గా తాడేపల్లి ఖజానాకు తరలించుకోవచ్చన్న ఆలోచనతోనే జగన్ రెడ్డి ఇన్నాళ్లు మద్యం దుకాణాల్లో ఆన్లైన్ చెల్లింపులు అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అమ్ముతున్న నాసిరకం మద్యం తాగి దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని ఆసుపత్రి పాలయ్యారని తెలిపారు.




## పొరపాట్లకు తావులేకుండా 'పది' పరీక్షలను నిర్వహించాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: తొలిసారిగా కామన్ ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థులలో పరీక్షల వ్యవస్థ పట్ల విశ్వాసం కలిగేలా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. ఏ దశలోనూ ఎలాంటి ఉల్లంఘనలు జరుగకుండా పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు అందరిపైనా ఉందన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లకు సోమవారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు లోపరహితంగా నిర్వహించడం ద్వారానే తమ భవిష్యత్తుపై విద్యార్థులకు విశ్వాసం కలుగుతుందన్నారు. తద్వారా ఈ పోటీ ప్రపంచంలో ఏ విధంగా రాణించాలో వారిలో అవగాహన వస్తుందన్నారు. పరీక్షా విధులలో పాల్గొన్న సిబ్బంది తమకు నిర్దేశించిన మార్గదర్శకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను పర్యవేక్షించాల్సిన బాధ్యతా వీరి పై ఉంటుందన్నారు. పదవ తరగతి పరీక్షలకు 20 రోజులు మాత్రమే గడువు ఉన్నందున ప్రతి విద్యార్థి పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమైన అంశాల పునశ్చరణ, ప్రశ్నాపత్రాన్ని అర్థం చేసుకుని వాటికి తగినట్లుగా సమాధానం రాయడంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రకాశం జిల్లా నుంచి అత్యధిక మంది టాపర్స్ ఉండేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసేలా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించాలని చెప్పారు. జిల్లా స్పెషల్ అబ్జర్వర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ గత ఏడాది పబ్లిక్ పరీక్షలను సమర్థవంతంగా జిల్లా యంత్రాంగం నిర్వహించిందని, అదే స్ఫూర్తితో ఈ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ బి. సుభద్ర, డిప్యూటీ డి.ఈ.ఓ. అనితా రోజ్ రాణి, జిల్లా కామన్ బోర్డు పరీక్షల కార్యదర్శి వై.వెంకట్రావు, జిల్లా ఓపన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఒంగోలు ఎం.ఈ.ఓ. కిషోర్ బాబు పాల్గొన్నారు.

## రెండు తలలు ఎనిమిది కాళ్లతో దూడ జననం



పంగులూరు, మేజర్ న్యూస్: రెండు తలలు, ఎనిమిది కాళ్లతో వింత దూడను ఈనిన సంఘటన సోమవారం పంగులూరులో చోటుచేసుకుంది. రాయిని వీర రాఘవయ్య గేదె ఈనటానికి సిద్ధంగా ఉండగా స్థానిక పశు వైద్యులకు డాక్టర్ కోసం వెళ్లగా అక్కడ డాక్టర్ లేనందున ప్రక్క గ్రామంలోని ఆర్ఎంపి సహాయంతో రెండు తలలు ఎనిమిది కాళ్ళగల వింత దూడ ఈని వెంటనే మృతి చెందింది. ఈ వింత దూడ గురించి తెలుసుకొని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# బెదిరింపులకు భయపడం

- అధికారంలోకి వచ్చేది టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వమే
- టిడిపిలోకి చేరే వారికి వైసీపి నేతలు బెదిరింపులు
- బాలినేని ప్రణీత్‌రెడ్డి డబ్బులతో ఇతర పార్టీల కార్యకర్తలకు ఎర
- ఒంగోలులో అడ్డగోలుగా ఇళ్ల పట్టాలు పంపిణీ
- వైసీపి తొత్తులకే పట్టాలు, సామాన్యులకు అందని ఇళ్ల పట్టాలు
- ప్రకాశం జిల్లా స్థాయి జయహో బీసీ సదస్సులో దామచర్ల జనార్ధన్
- బీసీల సాధికారత టిడిపి పాలనలో సాధ్యం: నూకసాని
- సమిష్టిగా పని చేద్దాం, కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం: గరికపాటి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైసీపి నేతల బెదిరింపులకు భయపడం, రానున్నది తెలుగు దేశం పార్టీ, జనసేన ఉమ్మడి కూటమి ప్రభుత్వమేనని మాజీ శాసన సభ్యులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ధీమాను వ్యక్తం చేశారు. సోమవారం ఒంగోలులోని బృందావన్ ఫంక్షన్ హాల్‌లో ప్రకాశం జిల్లా స్థాయి జయహో బిసీ సదస్సును జరిగింది. తెలుగుదేశం, జనసేన పార్టీ నేతలు కలిసి ముందుగా జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు, నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీలు హాజరైయ్యారు. ముందుగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బీసీలు రాజకీయంగా చట్టసభల్లోకి ప్రవేశించారని అన్నారు. ఎన్టీఆర్ రామారావు స్థానిక రిజర్వేషన్ 20 శాతం బీసీలకు కల్పిస్తే దానిని చంద్రబాబు నాయుడు 34 శాతానికి పెంచారు. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చి బీసీల రిజర్వేషన్ శాతాన్ని తగ్గించింది. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల బీసీలపై దాడులు ఎక్కువగా జరుగుతుంటే ఈ వైసిపి ప్రభుత్వం ఏ రోజు కూడా దీనిని అరికట్టే ప్రయత్నం చేయకపోగా దాడులను ప్రోత్సహిస్తుందని అన్నారు. బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక భద్రత ఉండాలన్న అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లోనే నా రాజకీయ ప్రయాణం అని నూకసాని తెలియజేశారు. చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా రాబోయే ఎన్నికల్లో బీసీలంతా కలిసికట్టుగా పని చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని నూకసాని పిలుపునిచ్చారు. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వెనకబడిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. యువత భవిష్యత్తు బాగుండాలన్నా, యువతకు ఉద్యోగ అవకాశాలు దొరకాలన్న తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని చంద్రబాబు నాయుడని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు, ప్రకాశం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య, కొండేపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, ఒంగోలు నియోజక పరిశీలకులు ఇనుకొండ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి పొదిలి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి రమాదేవి, మూరబోయిన గంగరాజు యాదవ్, పెళ్లూరు చిన్న వెంకటేశ్వర్లు, మారెళ్ళ వెంకటేశ్వర్లు, గుమ్మ గంగరాజు, నక్క శ్రీను, ఒంగోలు నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, దర్శి జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్, రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ బీసీ నాయకులు, బీసీ సాధికార సమితి కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సక్రమంగా పనిచేయకపోతే వెళ్లిపోండి

- అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి
- అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజాపక్షాన్ని పోరాడుతాం: మంత్రి మేరుగ నాగార్జున



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులు అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజా పక్షాన పోరాడే విధంగా ప్రజా ప్రతినిధులు ఉండాలని ఎస్ఎన్.పాడు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ సమావేశ హాలు నందు ఎంపీపీ వాకా అరుణ- కోటిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశము నందు వివిధ శాఖలకు చెందినటువంటి ఉన్నత స్థాయి అధికారులు తమ శాఖ విధివిధానాలను వివరించడం జరిగింది. ముందుగా సమావేశం నందు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రవిప్రకాష్ తమ శాఖ కు సంబంధించిన పురోగతిపై వివరణ ఇవ్వగా నాగన్న పాలెం ఎంపీటీసీ పైనం ప్రభాకర్ గత రెండు సంవత్సరాల నుంచి సమస్యను తమ శాఖ అధికారులు దృష్టికి తీసుకువచ్చిన కూడా పట్టించుకోలేదని సభా పూర్వకంగా ప్రశ్నించడం జరిగింది. మద్దిపాడు ఘడియాపొడి గ్రామ సర్పంచ్ బొమ్మల రామాంజనేయులు పునరావాస కాలనీలోని ఎస్సీ కాలనీ నందు గత పది రోజుల నుంచి వీధిలైట్లు సక్రమంగా వెలగట్లేదని తమకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోలేదని విద్యుత్ శాఖ ఏఈని నిలదీయడం జరిగింది. మల్లవరం గ్రామ సర్పంచ్ నారా వెంకట సుబ్బారెడ్డి తమ గ్రామంలోనే పంచాయతీ ద్వారా నీటిని సరఫరా చేసే మోటార్లకు విద్యుత్ బిల్లు అధికంగా వస్తుందని ఈ విషయంపై జిల్లా, మండల ఉన్నత విద్యుత్ శాఖ అధికా రులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టి పట్టినట్టుగా వ్యవహరి స్తున్నారని సభలో నిలదీయడం జరిగింది. పంచాయతీ రాజ్ ఏఈ సునీల్ తమ శాఖకు సంబంధించినటువంటి అభివృద్ధిని వివరిస్తుండగా స్థానిక వైస్ ఎంపీపీ పి.వెంకట్రావు తమ గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీ నందు రోడ్డు లెవెలింగ్ చేశారే కానీ నిర్మాణం చేపట్టలేదని దీనిపై అధికారులు వివరణ కోరగా కాంట్రాక్టర్లు పిలిచి సక్రమైనటువంటి సమాధానం సేకరించకుండా రోడ్లు నిర్మాణాలను ఎక్కడకక్కడే ఆపేశారని రాబోయే ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడగాలంటే ఇబ్బందిగా ఉంటుందని మంత్రి దృష్టికి తెచ్చారు. పశు సంవర్ధక శాఖ అధికారి మాధవిరెడ్డి తమ శాఖకు సంబంధించినటువంటి పురోగతిని వివరించడం జరిగింది. అనంతరం గ్రామాలలోనే పాల సేకరణ చేసే వ్యక్తులు తప్పనిసరిగా మిల్క్ టెస్టర్, కు ఈకో మిల్క్ మిషన్లకు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని సూచించారు.



## రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ ప్రచారం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సోమవారం నాడు మండల కేంద్రంలోని వెల్లిగండ్లలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బిజెపి ఆధ్వర్యంలో ప్రజా పోరు 2 ఉదయం నుండి బిజెపి కనిగిరి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య ఆధ్వర్యంలో వెలిగండ్ల మండలం మండలం చోడవరం, కొట్టాలపల్లి, నాగిరెడ్డిపల్లి, మరపగుంట్ల, పద్మాపురం, మొగుల్లూరు,గ్రామాలలో ప్రధాన కూడళ్ళలో సభలు సమావేశాలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం మోడీ పథకాల గురించి, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా పోరు కనిగిరి అసెంబ్లీ కన్వీనర్, మండల అధ్యక్షులు మోరుబోయిన వెంకటరమణ,పామూరు మండల బిజెపి అధ్యక్షుడు జాజం చిన్న సుబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో సాధన జూనియర్ కాలేజ్ 25 సంవత్సరాలు సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సందేశం ఇస్తూ ఇంటర్మీడియట్ విద్య అనేది విద్యార్థుల కెరీర్‌కు గేట్ వే వంటిదని విద్యార్థులు చాలా జాగ్రత్తగా తమ కెరీర్ ప్లాన్ చేసుకోవాలని లెక్చరర్లు ఇచ్చే సలహాలను తూచా తప్పకుండా పాటించి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. విద్యార్థులు ఈ వయసులో చెడు ఆకర్షణలకు లోను కావద్దని చదువే తమ సర్వస్వంగా కష్టపడాలని తద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా కోసం గతంలో మిత్రపక్షాలతో కలిసి పోరాటం చేశామని భవిష్యత్తులో కచ్చితంగా మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు నిరుద్యోగులకు మార్కాపురం ప్రత్యేక జిల్లాతో ప్రభుత్వ ఉద్యోగాలు ప్రైవేటు ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ మార్కాపురం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్,జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, మార్కాపురం జనసేన నాయకులు బెల్లంకొండ రామక్రిష్ణ, చలపతి, బొందిలి అనిల్ సింగ్, శ్రీను, శివ, జనసేన కార్యకర్తలు, సాధన కాలేజ్ లెక్చరర్స్, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## 26 నుంచి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా తెలిపారు. కలెక్టరేట్లోని స్పందన హాల్లో సోమవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం లీడ్ బ్యాంకు మేనేజర్ కె . శివకృష్ణ మోహన్ మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు పురస్కరించుకొని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ అధ్వర్యంలో జిల్లా స్థాయిలో వ్యాసరచన, నినాదం, పోస్టర్ అనే మూడు విభాగాల్లో పోటీలను పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వ్యాసరచన విభాగంలో "నేను రాత్రికి రాత్రే మిల్లియనియర్ గా మారితే ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను" అనే అంశం పై 300 పదాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషల్లో రాయాలని తెలిపారు. నినాదం విభాగంలో "పొదుపు, చక్రవడ్డీ యొక్క శక్తి" అనే అంశంపై, పోస్టర్ విభాగంలో "డిజిటల్, సైబర్ పరిశుభ్రత" అనే అంశంపై చేతితో గాని, డిజిటల్ గా వేయవచ్చన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న 10 నుంచి 25 ఏళ్ల లోపు వయస్సు ఉన్న విద్యార్థులు అందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్థి పేరు, పాఠశాల లేదా కళాశాల పేరు, ప్రభుత్వ లేదా ప్రైవేట్, వయస్సు, ఫోన్ నంబర్ తప్పనిసరిగా దరఖాస్తులో పేర్కొనాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఈ మూడు పోటీలలో విజేతలకు బహుమతి, సర్టిఫికేట్ ప్రధానంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందుతారని తెలిపారు.

## వాలంటీర్లే జగనన్న సైన్యం: జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ



దొనకొండ, మేజర్‌న్యూస్: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులైన వాలంటీర్ల జగనన్న సైన్యం అని వారి ద్వారానే జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు చేరుతున్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం వాలంటీర్లకు వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా వాలంటీర్లను సేవరత్న సేవా మిత్ర సేవా వజ్ర అవార్డులతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజా సంక్షేమ పథకాలైన నవరత్నాలను ప్రజలకు చేరవేసే బాధ్యత తీసుకున్న యువ సైన్యమే వాలంటీర్ వ్యవస్థ అన్నారు. అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. గడప గడపకు వెళ్లి సూర్యోదయానికి ముందే పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ ఎక్కడ లేదు అని అన్నారు వాలంటీర్లు ప్రజాసేవకులే కాదు ప్రభుత్వానికి వారదులు అని అన్నారు. అనంతరం దివ్యాంగుల మండల అధ్యక్షులు మురికిపూడి వెంకటరావు ఆధ్వర్యంలో జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ దర్శి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోరుగొర్ల ఉషా మురళి, ఎంపీడీవో వసంతరావు నాయక్, వైయస్సార్సీపి మాజీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, గుంటూ పోలయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు









బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు సోమవారం ఉదయం ప్రారంభించారు . ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ వేడుకల్లో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల శారీరిక మానసిక వికాసం కొరకు క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు గెలుపు ఓటములను పటించుకోకుండా పోటీల్లో పాల్గొనాలని అన్నారు. విద్యార్థుల అభివృద్ధికి చదువుతోపాటు ఆటలు కూడా ఎంతో దోహదపడతాయని, దాని కొరకు కళాశాల యాజమాన్యం సహకారం ఎప్పుడూ ఉంటుందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదని, ఈ సమయాన్ని, కళాశాలలోని సదుపాయాల్ని విద్యార్థులు చక్కగా వినియోగించుకొని వృద్ధిలోకి రావాలని కోరారు. ఉపాధ్యక్షులు గెల్లి దిలీప్ కుమార్ మాట్లాడుతూ క్రీడారంగంలో నైపుణ్యం సాధించిన విద్యార్థులు ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 12 ఫార్మసీ కళాశాల నుండి సుమారు 274 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు డి. రామ్మోహన్ రావు, జాయింట్ సెక్రెటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, ట్రెజరర్ తాళ్లూరి రామకృష్ణ, వివిధ ఫార్మసీ కళాశాల నుండి ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల పురుగు మందు సీజ్



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిధిలోని పరిశవారిపాలెంలో శ్రీ అన్నపూర్ణ ఎంటర్ ప్రైజేస్ పురుగు మందుల దుకాణంలో గుంటూరు విజిలెన్స్ అధికారుల టీమ్ తనిఖీలు నిర్వహించి అను మతి పత్రాలు లేకుండా అమ్మకాలు చే యుచున్న పెడస్టల్ అనే పురుగు మం దును సీజ్ చేశారు . రూ.99,500లు విలువ గల 20 లీటర్ల స్టాక్ ను సీజ్ చేశా రు. ఈ తనిఖీ లో విజిలెన్స్ ఎస్ ఐ ఎం .రామ చంద్రయ్య, విజిలెన్స్ ఏఒ కె. రమణ కుమార్, మండల వ్యవా యాది. కారి వి. రమేష్ బాబు, వ్యవసాయ విస్తర ణ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గడ్డం మస్తాన్ వలికీ సన్మానం



మార్టూరు, మేజర్‌న్యూస్: చిలకలూరిపేటలో రాష్ట్ర కార్యదర్శులుగా నియమితులైన వారికి సన్మాన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగానే రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శులుగా నియమితులైన గడ్డం మస్తాన్వలితో పాటు మరొక సోదరుడికి ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మసీదు ముతవల్లి, మౌజనులు ముస్లిం పెద్దలు నూతనంగా రాష్ట్ర కార్యదర్శులు ఎన్నికైన వారికి ఘనంగా సత్కరించారు.

# చంద్రబాబు పాలన రావాలి రాష్ట్రం అభివృద్ధి చెందాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని శనిలా దాపరించిన జలగన్న పాలనలోఅభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి పోయిందని నిజాంపట్నం మండల సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ, జడ్పిటిసి సభ్యుడు టిడిపి నాయకుడు నరాసుబ్బయ్యలు ఆరోపించారు. మండలంలోని బావాజీ పాలెం పంచాయితీ పరిధిలోనే శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ రెండోవ రోజైన సోమవారం స్థానిక టిడిపి నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ జిలాని, రబ్బాని, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా సెక్రెటరీ మీరా, కాటూరి శ్రీరామ్ మూర్తి, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బొమ్మిడి రామకృష్ణ ,సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ నాయకులు దోపిడీఏ ఏ జెండాగా పెట్టుకున్నారన్నారు. టిడిపి జనసేన పొత్తు రాష్ట్రానికి చారిత్రికఅవసరమని రానున్న రోజులలో సార్వత్రిక ఎన్నికలలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సహకారంతో టిడిపి జనసేన అధికారం చేపట్టనుందని వారు తెలియజేశారు. గడిచిన నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో విద్యుత్ చార్జీలు 9సార్లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్రంలో ఒక కోటి మూడు లక్షల 33,000 మంది ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా టిడిపి జనసేన అభ్యర్థుల ఎంపిక పారదర్శంగా జరిగిందన్నారు. దేశ రాజకీయ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ ఇవ్వని సీట్లు టిడిపి జనసేన పార్టీలు బహుజనులకు సీట్లు కేటాయించిందని వారు గుర్తు చేశారు. ఈ రెండు పార్టీలకు



బీసీలు వెన్నుముకగా ఉన్నారని వారు చెప్పారు. ఈ సందర్భంగా వీరితోపాటు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ్ కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి జనసేన ఉమ్మడి మెనీ పేస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం బాగుపడుతుందని ఆలోచనతో కొంతమంది సుబ్బయ్య, బొమ్మిడి రామకృష్ణ, పంతాని మురళీధర్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దండుప్రోలు వెంకటేశ్వరరావు, నాయుడు గోపి, ఎల్లయ్య, మరక ముసలయ్య, కూచిపూడి మోహన్ రావు, సొంటి శ్రీనివాసరావు, దున్న సంగీతరావు, ఆకాశం వెంకటేశ్వరరావు, గాలి మురళీకృష్ణ, గాలి వాసు, ఇమ్రాన్ ఖాన్, కలుగీత ప్రెసిడెంట్ బోలగాని సాంబశివరావు, మురళీ, వాసు, మస్తాన్, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులతో చెలగాటం తగదు: గొట్టుముక్కల బాలాజీ

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరాల తరబడి పాలకవర్గ ఎన్నికలు నిర్వహించకుండా చేనేత కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని,చేనేత కార్మికుల పింఛన్ల మంజూరులో ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన నిబంధనలను రద్దు చేయాలని కోరుతూ సోమవారం భట్టిప్రోలు మండల తహశీల్దారు సిహెచ్. పద్మావతి కి చేనేత కార్మికులు వినతిపత్రం అందింశారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నెలలో రాష్ట్రం లోని అర్హులైన చేనేత కార్మికులకు వృద్ధాప్య పింఛన్లను మంజూరు చేసిన ప్రభుత్వం పింపిణీ చేయకుండా చేనేత కార్మికుడు రెండు సంవత్సరాలుగా తాను పనిచేసినందుకు పొందే కూలీ డబ్బులను బ్యాంకు ఖాతా ద్వారా పొందినట్లు,నూలు కొనుగోలుకు సంబంధించి జిఎస్టీ బిల్లులకు సంబ్బంధించి ఆదారాలను చూపాలంటూ నూతన నిబ్బంధనలను తీసుకువచ్చి, నూతనంగా మంజూరు అయిన పింఛన్లను పంపిణి చేయకుండా నిలుపుదల చేయడం దుర్మార్గమన్నారు.50 సంవత్సరాలు నిండి చేనేత గుర్తింపు



కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ పంపిణీ చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు.సహకార సంఘాలకు పాలక వర్గ ఎన్నికలు కొన్ని సంవత్సరాల నుంచి నిర్వహించకపోవడంతో సహకార సంఘాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఎన్నికలను నిర్వహించి,చేనేత కార్మికులకు నూతనంగా మంజూరు అయిన పింఛన్లను పంపిణీ చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు,కె. మోహనరావు,చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు బట్టు వెంకట సుబ్బారావు, ఎన్.జగన్మోహనరావు,కారంపూడి కోటేశ్వరరావు,కె.పార్ధ సారధి,సిపిఐ వేమూరు నియోజకవర్గం కార్యదర్శి బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సైన్స్ దినోత్సవ మాసోత్సవములు

బాపట్ల, మేజర్‌న్యూస్: వెదుళ్ళపల్లి లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు సైన్స్ దినోత్సవం నిర్వహణ జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం ఆధ్వరంలో జాతీయ సైన్స్ మాసోత్సవముల లో భాగంగా వెదుళ్ళపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడ జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి జనవిజ్ఞాన వేదిక సాంస్కృత విభాగం ఊర జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సైన్సు సాంకేతిక విజ్ఞానాన్ని విద్యార్థిని విద్యార్థులు ప్రాథమిక విద్యాభ్యాసం నుండి అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వైభవోపేతంగా ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మహోత్సవాలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండల కేంద్రంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆలయాలు శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానము శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ఉభయ ఆలయాలు శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానం నందు నూతన ధ్వజస్తంభ పునః ప్రారంభ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉభయ ఆలయాలను ప్రతిరోజు ప్రముఖులు అసోసియేషన్ జనవాహిని భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని పునీతులు అవుతున్నారు. దేవాలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఆలయాల ప్రధాన అర్చకులు దూపాటి పాలంక ప్రసాద శర్మ విశ్వ నారాయణ శాస్త్రి వేదమంత్రోచరణల నడుమ మంగళ వాయిద్యాలతో విశేష పూజలు జరుగుతున్నాయి. సోమవారం ధ్వజస్తంభ పునః ప్రారంభ వేడుకలలో భాగంగా సోమవారం ఆలయంలో గురువందనం గోపూజ దేవాలయ ప్రదక్షణ గణపతి పూజ పుణ్యాహవాచనం



పంచగలవ్య ప్రార్థన రక్షాబంధనం దీక్ష ధారణ యాగశాల ప్రవేశం కర్కరిస్థాపన అఖండ స్థాపన వాస్తు మండపారాధన ప్రధాన కళాశా క్షేత్రపాలక చతు సష్టి యోగిని ఆదిత్యాది నవగ్రహ సర్వతో భద్ర మండప ఆరాధనలు నీరాజనం మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు సాయంకాలం వేళ అంకు రారోపణ అగ్నివందనం అగ్ని ప్రతిష్టాపన సాయం అవ పాసన లక్ష్మీ గణపతి హెూమాలు నీరాజనం మంత్ర పుష్పం, చతుర్వేద పారాయణం దర్బారు సేవ తీర్థప్ర సాద వితరణ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవతామూర్తులకు జలాధివాసం



నీరాజనం మంత్రపుష్పం కార్యక్రమాలను అర్చకులు వేద పండితులు నిర్వహించారు. యాగశాల ప్రవేశ పూజలలో జలాధివాసం సేవలో భక్తులు పాల్గొని మంత్ర ముగ్దులయ్యారు. ఈ కార్యక్రమాల ధార్మిక సంఘాలు సేవ సంఘాలు మహిళలు గ్రామా లలోని భక్తులు ఈ ప్రతిష్టా కార్యక్రమాలలో పాల్గొని ఇంతటి గొప్ప కార్యక్రమంలో పాల్గొనే అదృష్టం మాకు కలిగిందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భక్తు లకు ఎటువంటి ఇబ్బంది కలగకు ండా ఆల యాల చైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు, ఈఓ చెన్నకేశవ రెడ్డి, ఆలయాల పాలక మండలి సభ్యులు ఏర్పాట్లను చేశారు.

# అక్షరాస్యత పెంచుకుని ఆర్థిక మోసాలకు గురికాకుండా ఉండాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఆర్థిక అక్షరాస్యత పెంచుకుని ఆర్థిక మోసాలకు గురికాకుండా ఉండాలనీ నిజాంపట్నం ఎస్బీఐ మేనేజర్ బి.రవీంద్ర కుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ జీవి.ఉదయ శంకర్ అన్నారు.మండల కేంద్రమైన నిజాంపట్నంలో ఆర్బీఐ సహకారంతో యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో అవార్డు స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత కేంద్రంను సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు.ఆధునిక సాంకేతికతతో బ్యాంకింగ్ రంగం సేవలో ఇటీవల కాలంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు.ఏటీఎంలు, క్రెడిట్, డెబిట్ కార్డులు ఇంటర్ నెట్ బ్యాంకింగ్ వంటి ఎన్నో అందుబాటులోనికి వచ్చాయన్నారు.అయితే వీటి నిర్వహణపై ఖాతాదారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండడం



లేదన్నారు.ఆన్లైన్ మోసాలు పెరుగుతున్నాయని, బ్యాంక్ కస్టమర్స్ ఎవరూ తమ ఓటీపీ ఎటిఎం పిన్, పాస్వర్డ్ ఎవరికీ చెప్పకూడదని సూచించారు.ఆన్లైన్ లో తెలియని లింక్స్ క్లిక్ చేసి మీ కష్టార్జితాన్ని సైబర్ మోసగాళ్ళకు అర్పించవద్దని సూచించారు.ఏ బ్యాంక్ అధికారి కూడా తమ కస్టమర్స్ కి ఫోన్ చేసి ఓటీపీ ఎటిఎం పిన్, పాస్వర్డ్ చెప్పమని అడగరనీ, అలాంటి ఫోన్ కాల్స్ వస్తే స్పందించవద్దని వివరించారు. ఒక వేళ పొరపాటున ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే, వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని వివరించారు.కేంద్ర ప్రభుత్వం కల్పస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, సురక్ష యోజన స్కీమ్స్ ద్వారా అతి తక్కువ ఇన్సూరెన్స్ ప్రీమియంతో 2 లక్షల రూపాయల వరకు జీవిత భీమా, ప్రమాద బీమా పొందవచ్చనీ, సుకన్య సమృద్ధి స్కీమ్ ద్వారా ఆడపిల్లలకు ఆర్థిక భరోసా కలుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వై.డి.వి రామకృష్ణ, సీసీ శేషవతారం, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు రాయిన రాజా శివశంకర్ బాబు, గద్దె జీవన్ బాబు, డ్వాక్రా వివోఏలు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## పేద మహిళలకు చీరెలు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సమాజ సేవకులు ఆలపాటి వెంకట రమణారావు రాజేశ్వరిదేవి దంపతులకు వారి కుమారుడు కోడలు వీర వెంకట వంశీకృష్ణ నాగవెంకట సౌజన్యలు సోమవారం శాస్త్రబద్ధంగా పాదపూజ చేశారు.ఈ సందర్భంగా 60 మంది నిరుపేద మహిళలకు చీరెలను వెంకట రమణారావు దంపతులు అందజేశారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ విందు ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్య సంఘం ,వాసవి ,వాసవి క్వీన్స్ క్లబ్ నాయకులు తునుగుంట్ల లలిత బాబు ,తునుగుంట్ల వెంకట సుబ్బారావు, కొమ్మూరి మురళి ,పానుగంటి హరినాథబాబు,బొలిశెట్టి రాంబాబు,తునుగుంట్ల సురేష్ కుమార్ (యు ఎస్ ఏ), కె.శివప్రసాద్, తునుగుంట్ల జగన్ ,జి వి గుప్తా ,తునుగుంట్ల రామ్మోహన్ రావు,టి.లక్ష్మణ కుమార్ ,అచ్యుత భద్రయ్య ,ముద్దుల రామకృష్ణ ,కూనం చంద్రశేఖర్ ,నాళం అనిత ,ముప్పల రాజేశ్వరి ,అనూష తదితరులు దంపతులకు రమణారావు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైసీపీ సీనియర్ నేత కళ్ళం హరినాథ్ రెడ్డి టీడీపీ పార్టీలో చేరిక



బాపట్ల,మేజర్‌న్యూస్: వైసీపీ సీనియర్ నేత కళ్ళం హరినాథరెడ్డి తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగు దేశం పార్టీ లో చేరారు. చంద్రబాబు నాయుడు స్వయంగా పార్టీ కండువా కప్పి హరినాథ రెడ్డి ని పార్టీ లోకి ఆహ్వానించారు. బాపట్ల నియోజకవర్గ తెదేపా అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మతో కలిసి పనిచేసి, పార్టీ గెలుపుకి సహకరించాలని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు హరినాథ రెడ్డిని కోరారు.

## వల్లూరమ్మతల్లి హుండీ ఆదాయం రూ.2619452లు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి యున్న వల్లూరమ్మ దేవస్థానం నందు దేవాదా య, ధర్మాదాయ శాఖ పరిశీలకులు సిహెచ్ వేణుగోపాల రావు పర్యవేక్షణలో 152 రోజులకు హుండీలు లెక్కించగా రూ.2619452లు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వా హణాధికారి బి.రమేష్ తెలియచేశారు. ఈకార్యక్ర మంలో ఆలయ సిబ్బంది, సేవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధివిధానాలపై అవగాహన సదస్సు



బాపట్ల, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బాపట్ల వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో పలు శాఖల అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధివిధానాలపై అనేక సూచనలు, సలహాలు, అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ రంజిత్ భాష, ఎస్పీ వకుల్ జిందాల్.

## శేష వాహనంపై శ్రీవేణుగోపాలుడు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీ వేణుగోపాలుడు శేష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు ఉభయ దాతలు వాడేల రామకోటేశ్వరరావు, కీ.శే వాడేల సీతారామయ్య, వాడేల శివరావు, వాడేల కృష్ణ ప్రసాద్, వాడేల సుమన్, వాడేల మురళి బాబుచే ప్రత్యేక పూజలు అర్చకులు కారంపూడి రమణచార్యులు, ఆగమనాచార్యులు శ్రీరంగం రామానుజాచార్యులు, కారంపూడి సాయి మోహన్ చే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికీ విశేష అలంకరణ కూనపులి రమణ శర్మ అలంకరించారు. అనంతరం తర్లుపాడు మాడ విధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు స్వామివారికి కాయాకర్పూరాలతో బ్రాహ్మరధం పట్టారు. ఉభయదాతలు వాడేల మురళి బాబు వారి కుమారులు వాడేల పవన్, వాడేల రాకేష్ వారిచే కోలాట వినోద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆనువంశిక ధర్మకర్తలు జవ్వాజి విజయభాస్కర రావు, గ్రామ పెద్దలు కొలగట్ల భాస్కర్ రెడ్డి, కుందురు చిన్న కాసిరెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, వివిధ రకాల వాహన ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వచ్చే అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల నుంచి వచ్చే అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. గ్రామదర్శిని లో వచ్చిన అర్జీలు ఎక్కువ మొత్తంలో పెండింగ్లో ఉండటంతో అధికారులను ప్రశ్నించారు. అర్జీలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను హెచ్చరించారు. చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తే ప్రజలు సమస్యలతో మరోసారి ఎందుకు వస్తారని అధికారులను ప్రశ్నించారు. ప్రజలు క్షేమంగా ఉండాలంటే అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం వంటివి చేయరాదన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ జి.రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండలం వరహాపురం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు సోమవారం మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీపొలిట్ బ్యూరో సభ్యులు,వేమూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.వరహాపురం గ్రామానికి చెందిన వైఎస్‌ఆర్సిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈపూరు ప్రసాద్,ఎమ్మార్పీఎస్ జిల్లాయువజన విభాగం మాజీ అధ్యక్షుడు ఈపూరు సుబ్బారావులు తమ అనుచర గణంతో తెలుగుదేశం పార్టీలో చేరారు,మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సాదరంగా వారిని పార్టీలోనికి ఆహ్వానించారు. వారితోపాటు టిడిపి నాయకులు యల్లమాటి రాజు,మధుర శ్రీనివాసరావు,తదితరులున్నారు.

## గిట్టుబాటు ధర కల్పించేంతవరకు ఉద్యమం కొనసాగిస్తాం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించ్చేంతవరకు ఉద్యమం కొనసాగిస్తాం అని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి. వెంకట్రావు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సంతనూతలపాడు లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటరావు మాట్లాడుతూ సామ్రాజ్యవాద కబంధహస్తాల్లో మోడీ ప్రభుత్వం చిక్కుకుందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల రైతాంగం వ్యవసాయంరంగం నుండి దూరమవుతుందని అన్నారు. రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను కార్పోరేట్లకు రాయితీ రూపంలో ఇస్తుందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంబానీ అదానీల ఆస్తులు విపరీతంగా పెరిగాయని అన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జే జయంతి బాబు మాట్లాడుతూ మోడీ మంత్రాలతో జగన్ జిమ్మిక్కులతో పంటలు పండవని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల రైతులు వ్యవసాయానికి దూరం అవుతున్నారని దాని ఫలితంగా రాబోవు కాలంలో కరువు రాబోతుందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ మద్దతు ధర కల్పిస్తానని ప్రధాని మోడీ ముసలి కన్నీరు కార్చి రైతాంగానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. ఈ సంధర్భంగా గ్రామంలో ట్రాక్టర్లతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ కే. మాబు, జిల్లా సహాయకార్యదర్శి శ్రీకాంత్, సిఐటీయు నాయకులు బంకా సుబ్బారావు, పూసపాటి వెంకటరావు, పల్లాపల్లి ఆంజనేయులు, ఉబ్బా ఆదిలక్ష్మి, షేక్ మస్తాన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ విద్యార్థుల విజయ కేతనం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో గల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ బిటెక్ విద్యార్థులు వాలీబాల్‌లో ప్రతిభ కనబరచి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆ కాలేజ్ సెక్రటరీ వనమా రామకృష్ణా రావు మాట్లాడుతూ నరసరావు పేటలోని ఈ శ్వరి కాలేజీలో నిర్వహించిన ఈశ్వరి 2024 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో కళాశాల విద్యార్థులు ఫైనల్ మ్యాచ్ నందు వరుస సెట్లలో విజయం సాధించి విన్నర్స్‌గా నిలిచినట్లు తెలిపారు.

## వెలుగొండయ్యకు కందుల ఘన నివాళి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ని తర్లుపాడు గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య తండ్రి పెద్ద వెలుగొం డయ్య స్వర్గస్తులయ్యారు. వారి భౌతికదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, తెలుగుదేశం నాయకులు ఉడుముల చిన్నపరెడ్డి, కాకర్ల శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, జాన్, కాశీశ్వర్ రెడ్డి, బాలకోటయ్య పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులపై కక్ష సాధింపా?



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులపై కక్ష సాధింపు చర్యలు అమానుషమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామంలో టిడిపి సానుభూతిపరులు అనే నెపంతో ఇద్దరు గ్రామ వాలంటీ ర్లను విధుల నుండి తొలగించడం దుర్మార్గమన్నారు. అదేవిధంగా మహా త్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ గా చేస్తున్న వ్యక్తిని, భట్టిప్రోలు గ్రామపంచా యతీలో వాటర్ వర్క్స్ లో పనిచేస్తున్న మరో వ్యక్తిని తెలుగుదేశం పార్టీతో సంబ ంధాలు ఉన్నట్లు ఆరోపించి తొలగిం చటం నీచమైన చర్య అన్నారు. కులం చూడం,మతం చూడం,పార్టీ చూడం అంటూ,అదే పార్టీ సిద్ధాంతంగా చెప్పుకుంటూ ఇలాంటి నీచమైన చర్యలు చేయడం తగదని సాయిబాబా అన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, వైసిపి కండువాలు కప్పి టిడిపి నుండి వైసీఎ లోకి భారీ వలసలు అని ఆ పార్టీ నాయ కులు చెప్పుకోవడం సిగ్గుచేట న్నారు. ఇటీవల వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక బాబుచే కండువాలు కప్పించుకున్న వారు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త లుగా,సమావేశాలకు కానీ సమీ క్షలు గానే ఎప్పుడు రాలేదని, వారికి, అసలు తెలుగుదేశం పార్టీ తో ఎటువం టి సంబంధం లేదని సాయి బాబా పేర్కొన్నారు. ఇటువంటి చీప్ పాలిటిక్స్ చేయటం ఏమిటని ఆయన ఎద్దేవా చేశారు. తెలుగుదేశం,జనసేన పార్టీల కలయికతో ముచ్చమటలు పోసుకు వస్తున్న వైసిపి నాయకులు పెడ బొబ్బ లు పెడుతున్నారని ఆయన అన్నా రు.వైసీపీలో ఉన్న కాపు నాయకులు రెచ్చగొట్టే విధంగా రెండు పార్టీలకు వైషమ్యాలు తెచ్చే విధంగా ప్రకటనలు చేస్తూ శునకానందం పొందుతున్నార న్నారు. తెలుగుదేశం జనసేన పార్టీల కలయిక అధినాయ కుల మేలు కలయికతో రూపొందించిన జాబితా అని ఆయన అన్నారు. అటువం టి జాబితా పై 24 అసెంబ్లీ సీట్లేనా,3 ఎంపీ సీట్లేనా అని అనటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని,వారిరువు రూ వారి పార్టీలో విషయాలు వారు చూసుకుంటారు.ఆ విషయాలు మీరు ఎత్తిచూపటం మీకు సిగ్గుగా లేదా అని ఆయన అన్నారు.సమావేశంలో యర్రం శెట్టి కరుణ శ్రీనివాసరావు,యడ్ల జయ సిలరావు,కనపర్తి సుందరరావు,జంగం శ్యామ్సన్,కంభం సుధీర్,కలాం, డొక్కు శ్రీనివాసరావు,ఇబ్రహీం బేగ్,బుజ్జి,ఆదిన బసవపున్నయ్య, ఇంతియాజ్,ఊట్ల వెంకటే శ్వరరావు,కొన్నిపాటి లోకానంద్, లంకా ప్రసాదుతదితరులు పాల్గొన్నారు.

## నేడు జరుగుమల్లిలో ప్రజా వేదిక



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2023-24 సంవత్సరం సం బంధించి మహా త్మ జాతీ య ఉపాధి హామీ పనులలో చేపట్టిన పనులపై ప్రజావేదిక 15వ విడత మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పది గంటలకు ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు ఎంపీడీవో కే జలజాక్షి సోమవారం తెలి పారు. ఇప్పటివరకు జరిగిన మహా త్మా జాతీయ ఉపాధి హామీ పనులలో సోషల్ ఆడిట్ తనిఖీల్లో భాగంగా చేపట్టిన పనులపై పరిశీలించి తనిఖీ చేసి వాటిని ప్రజా వేదిక ద్వారా తెలియపరు స్తారని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్ర మానికి జిల్లా పీడీ సీనా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఎంపీడీవో కోరారు.

## ఉగ్రను కలిసిన బొబ్బూరి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ తెలుగు దేశం అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రన రసింహారెడ్డిని సి.ఎస్.పురం పట్టణానికి చెందిన మండలపరిషత్ మాజీ ఉపాధ్య క్షురాలు బొబ్బూరి రాజేశ్వరి రమేష్ కలిశారు. సోమవారం బెంగుళూరు నగరంలో జరిగిన టిడిపి ఆత్మీయ సమావేశంలో డాక్టర్ ఉగ్రను కలిసిన బొబ్బూరి రమేష్ దంపతులు కుటుంబ సభ్యులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇటీవల కనిగిరి నియోజకవర్గం తెలుగు దేశం అభ్యర్థిగా ప్రకటించినం దుకు అభినందన శుభాకాంక్షలు తెలిపి టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడానికి మండలంలో భారీమె జారిటీ సాధించి ఎమ్మెల్యేగా గెలిపించ డానికి కృషిచేస్తామని తెలిపి శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉగ్రను కలిసిన వారిలో పలువు రు మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ట్రాక్టర్ బైక్ ఢీకొని ఒకరు మృతి



కనిగిరి ,మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలోని గార్ల పేట రహదారిలో మాంటిస్సోరి స్కూల్ సమీపంలో సోమవారం రాత్రి ట్రాక్టర్ ,ద్విచక్ర వాహనం ఢీకొంది .ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న కనిగిరి కి చెందిన పోలా వెంకటేశ్వర్లు (40) అక్కడికక్కడే మృతి చెందారు.పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## టీడీపీ, జనసేన ప్రభుత్వసాధన లక్ష్యంగా పనిచేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన ప్రభుత్వ లక్ష్యసాధన కోసం టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కష్టపడి పనిచేసి కనిగిరి నియోజకవర్గంలో పసుపుజెండాను రెపరెపలాడించాలని ఎమ్మెల్యేగా భారీమెజారిటీతో గెలిపించాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డి టిడిపి శ్రేణులను కోరారు. సోమవారం బెంగుళూరు నగరంలో కనిగిరి నియోజకవర్గ పరిధిలోని మండలానికి చెంది బెంగుళూరు నగరంలో స్థిరపడిన టిడిపి జనసేన నాయకులు అభిమానులు కార్యకర్తలు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో డాక్టర్ ఉగ్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరాచక అవినీతి విధ్వంసక లిక్కర్ ఇసుక భూముల మాఫియా కక్ష్యపూరిత వైసిపి ప్రభుత్వాన్ని చరమగీతం పాడాలని టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం కోసం రాష్ట్రప్రజలు ఎదురు చూస్తున్నారని కావున బెంగుళూరు నగరంలో స్థిరపడిన కనిగిరి నియోజకవర్గ ప్రాంతప్రజలు తెలుగుదేశం జనసేన నాయకులు అభిమానులు కార్యకర్తలు రానున్న ఎన్నికల్లో తనకోసం టిడిపి జనసేన నాయకత్వంలోని రామరాజ్యం ప్రభుత్వం ఏర్పాటుకు కొంత సమయం కేటాయించి కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థిగా అధిష్ఠానం ప్రకటించినట్లు కావున అభిమానులు నాయకులు తనవెన్నంటి ఉండి విజయానికి కృషిచేసి రాష్ట్రచరిత్రలో కనిగిరి నియోజకవర్గం నుంచి భారీమెజారిటీ సాధించి గెలిపించడానికి ప్రతిఒక్కరూ సహకరించి ఆశీర్వదించి కృషిచేయాలని డాక్టర్ ఉగ్ర కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉగ్ర అన్న గెలుపు కోసం నియోజకవర్గ నూర్ భాషా సంఘాలు కృషి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఉగ్ర గెలుపుకు గెలుపు కోసం మన నూర్ బాషా కార్యక్రమంలో భాగంగా వెలిగండ్ల గ్రామంలో కనిగిరి నియోజవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిలి ఆదేశాల మేరకు నూరు బాషా సభ్యులు టీడీపీ శ్రేణులు ఆధ్వర్యంలో తెలుగుదే శంపార్టీ మేనిఫెస్టో (సూపర్‌సిక్స్) గురించీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నూర్ భాష(దూదేకుల) ముస్లిం సోదరులు ఇండ్ల కు వెళ్లి ఉగ్రన్నకు ఓట్ వేసీ గెలిపించండి అని ప్రచారం నిర్వహించడం జరిగింది. మన నూరుబా షాలకు న్యాయం జరగాలంటే ఉగ్ర నరసింహ రెడ్డి ఎమ్మె ల్యేనీ చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేర్చుకుంటే మనకు తగిన గుర్తింపు ఉంటుందని కసునూరి మౌలాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీసీ సెల్ కసునూరు మౌలా లి కటుకురీ మదర్, కటుకూరి కాజా, బింగినపల్లి సిద్దుహుస్సేన్, వాలిచర్ల శ్రీనివాసులు, కరుమంచి ఖాజావల్లీ, కరుమాచిబాల నాసరయ్య, కారుమంచి సిద్దయ్య, కారుమ ంచి బదురుల్ల, కారుమంచి కాజావలి, కటుకూరి రంజాన్, కసునూరి మీరయ్య, నాసర్ వల్లి, కాటుకూరి కరీం, కారు మంచి హజీ, కపిల్, నాగుర్, కటుమంచి రెడహుస్సేన్, కరు మాంచి బాల మస్తాన్, కటుకూరి ఖాజా మీరా, బ్రహ్మాజీ, టీడీపి, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

## ఉగ్ర నరసింహారెడ్డి గెలుపునకు పని చేద్దాం పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన కనిగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసిం హారెడ్డి గెలుపునకు కలిసికట్టుగా పని చేద్దామని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని శేష మహల్ కాంప్లెక్స్ లోని టిడిపి కార్యాలయంలో పట్టణంలోని 18 భూత్ ఇం చార్జ్, ఫోర్ మెన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి బూత్ ఇంచార్జి ఓట ర్లను కలిసి వైసీపీ చేసిన అరాచకాలు వివరించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయు డును గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్దంగా ఉండాలని ఓటర్లకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత లు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, షేక్. గౌస్‌బాషా, డివి మనోహర్, పువ్వాడి వెంకటేశ్వర్లు( బెంగు ళూరు), మన్నం రమణయ్య, పందిటి హరీష్, ఉప్పల పాటి హరిబాబు, షేక్ ఖాజా రంతుల్లా, గుత్తి మహేష్, ఆర్ఆర్ రఫీ, సిద్ధవటం తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధే టీడీపీ ధ్యేయం



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అణగారిన వర్గాలుగా ఉన్న బలహీన వర్గాలకు ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సమాజంలో వారికి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చిన పార్టీ టిడిపి అని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం అన్నారు.టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సు సోమవారం జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా హాజరైన శాసనాల మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో దేశంలోనే మొట్టమొదటిసారిగా 33శాతం బీసీలకు రిజర్వేషన్లను అందించి పంచాయతీ సర్పంచులుగా, ఎంపీపీలుగా, జిల్లా పరిషత్తు సభ్యులుగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా రాజకీయంగా ఉన్నత స్థాయి కల్పించిన మహనేత స్వర్గీయ ఎన్టీ రామారావు అని అన్నారు. మొట్టమొదటి నుండి టిడిపి అట్టడుగు వర్గాలు ముఖ్యంగా బీసీల పక్షపాతిగా ఉంటూ వచ్చిందని, ఎన్టీఆర్ ఆశయాలే చంద్రబాబు లక్ష్యాలుగా పని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని అన్నారు.బీసీలకు 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేశామని పదేపదే గొప్పలు చెబుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆచరణలో మాత్రం ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా ఉత్సవ విగ్రహాలుగా మాత్రమే ఉంచారని విమర్శించారు. గత టిడిపి హయాంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అత్యంత కీలకమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిని బీసీ వర్గానికి చెందిన పుట్ట సుధాకర్ యాదవ్ కు కట్టబెట్టడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా మంత్రివర్గంలో అత్యంత కీలకమైన శాఖలు అప్పజెప్పి బీసీలకు స్వేచ్ఛ ను అందించిన పార్టీ టిడిపి అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు వైపు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని శాసనాల ధీమా వ్యక్తం చేశారు. సదస్సుకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి పార్టీకి చెందిన బీసీలు హాజరయ్యారు.

## నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,47,705లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవ స్థానం ఆదివారం ఆదాయం 1,47,705 రూపాయలు వచ్చినట్లు కార్యనిర్వాహణ అధికారి జి.నరసింహం బాబు తెలిపారు. వీటిలో పూజాటికెట్ల అమ్మకంద్వారా 59,110 లడ్డూప్రసాదం అమ్మకంద్వారా 25,070 శాశ్వతఅన్నదాన పథకానికి 60,525 ఇతర విరాళాలు కింద 3,000 రూపాయలు వచ్చినట్లు శాశ్వత అన్నదాన పథకానికి విజయవాడ వాస్తవ్యులు నాలి నందిని తండ్రి బసవయ్య 17,100 రూపాయలు దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారా యణ సమక్షంలో అందజేసినట్లు ఇఓ నరసింహం బాబు తెలిపారు. అన్నదాన పథకానికి విరాళం అందజేసిన దాతలను స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచితంగా మంచినీటి పైపులైన్ నిర్మాణం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల కేంద్రం పెద్ద దోర్నాలలోని ఐదో వార్డు నందు మంచినీటి సమస్య తీర్చుట కోసం దోర్నాల ఉపసర్పంచ్ దూదేకుల రసూల్ తన సొంత నిధులతో పైప్ లైన్ నిర్మాణము చేయడం జరిగింది. ఈ పైపులైను స్థానిక తహసిల్దార్ కార్యాలయం ప్రాంతం నుండి పెట్రోల్ బంక్ ఏరియా, వడ్డెర కాలనీకి తమ సొంత నిధులతో పైప్ లైన్ నిర్మాణం చేసి వారి మంచినీటి సమస్య తీర్చుటకు తన వంతు బాధ్యతగా తనను గెలిపించినందుకు కృతజ్ఞతగా ఈ సమస్య తీర్చుటకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఉపసర్పంచ్ రసూల్ తెలిపారు. తమ వార్డు ప్రజలు చెప్పిన వెంటనే ఈ కార్యక్రమాన్ని చేపట్టి వెంటనే నిర్మాణం చేయటం ఎంతో ఆనందించదగ్గ విషయ మని ఆ వార్డు వాసులు రసూల్‌ను కొనియాడారు.

## ఆత్మీయ సమ్మేళనం విజయవంతం



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్ము లపాలెం గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయ కులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అనుచ రులుసూ ధన గుంట నారాయణ రావు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి టంగుటూరులోని నారాయణరావు కార్యాలయం వద్ద టంగుటూరు వైకాపా కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మే ళన కార్యక్రమానికి టంగుటూరులోని బుచ్చి రాజు పాలెం, అరుంధతి నగర్, అంబేద్కర్ నగర్, వాణి నగర్, పోతల చెంచి వెస్ట్ కాలనీ, రాజీవ్ నగర్‌కు చెందిన 350 కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని టంగుటూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు సోమేపల్లి మురళీకృష్ణ బాధ్యత తీసుకుని ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని విజయవం తం చేశారు. ఈ కార్యక్రమానికి మండల వైకాపా మాజీ అధ్యక్షుడు సుధానగుంట శ్రీహరి రావు కూడా పాల్గొనడం విశేషం. కొండపిలో రెండుసార్లు వైకాపా అభ్యర్థులు ఓడిపోవడంతో ఎర్రగొండపాలెం ఎమ్మె ల్యే, రాష్ట్ర మంత్రి అయినా ఆదిమూలపు సురేష్ కొం డపి నియోజకవర్గం వైకాపా సమన్వయ కర్తగా నియ మించిన సంగతి తెలిసిందే. రానున్న ఎన్నికలలో కొండేపి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు అందరిని కలుపుకొని పోతే పార్టీ విజయ వంతం తథ్యమని, లేకపోతే పార్టీ అభ్యర్థి విజయానికి అవరో ధాలు ఏర్పడతాయని కార్యకర్తలు అభిప్రాయం.

## ఆనందబాబుకు శుభాకాంక్షల వెల్లువ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,వేమూరు నియోజకవర్గ అభ్యర్థిగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,మాజీ మంత్రివర్యులు నక్కా ఆనంద బాబును,నాలుగో సారి తెలుగుదేశం పార్టీ తరపున వేమూరు నియోజకవర్గానికి పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శు భాకాంక్షలు తో ఆయన క్యాంపు కార్యాలయానికి వెల్లు వెత్తుతున్నారు.ఈ నేపథ్యంలో భట్టిప్రోలు మండల వైస్ ఎంపీపీలు కనపర్తి సుందర్రావు,యడ్ల జయశీలరావు, కంభం సుధీర్,బడుగు సాంబశివుడు, కనపర్తి రమేష్,ఐలవరం గ్రామానికి చెందిన మాచర్ల నాగరాజు,అత్తలూరి బాలకృష్ణ,వామనపల్లి కోటేశ్వ రరావు,అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని నాయ కులు కార్యకర్తలు,ఆనంద బాబుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, పుష్పగుచ్చాలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందబాబు గెలుపుకు వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలు కృషిచేసి,శాసనసభ్యులుగా,మరల మంత్రివర్యులుగా గెలిపించుకుంటామని మా తల్లి లాంటి తెలుగుదేశం పార్టీ మీద ఒట్టు పెట్టి చెబుతున్నామన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాజీ జెడ్పీటీసీ రాజీనామా



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రో లు గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి బండారు కుమారిశ్రీనివాసరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి సోమవారంరాజీనామా చేసారు. ఈ మేరకు గ్రామ,మండల పార్టీ అధ్యక్షులకు తమ రాజీనామా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం లో తనకు ప్రాధాన్యత లేదని,తనకు ప్రాధాన్యత కల్పించ లేని పార్టీలో తాను ఇమడలేనని తెలిపారు. ప్రజలకు అవసరమైన పనులు చేయించలేకపోయానని, మంత్రి గా పనిచేసిన డాక్టర్ మేరుగ నాగార్జున గ్రామ అవస రాలకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన అన్నారు. చేనేత వర్గాలకు అవసరమైన కళ్యాణ మండపం నిర్మించడంలో కాలయాపన చేశారన్నారు.అద్దేపల్లి మసీదు సెంటర్ నుండి భట్టిప్రోలు మెయిన్ రోడ్,కూరగాయల మార్కెట్ రోడ్డు మరియు మెయిన్ బస్ స్టాండ్ వరకు ఆక్రమణలు తొలగించడంలో అధికార పార్టీ విఫలమైందన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిలేకుండా చేసి,వేల యకరాలు ఇచ్చిన ఆ ప్రాంత రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేశారన్నారు. ఆ విషయం స్వయానా నేను అడగగా అదేమి ఉండదు,ఇక్కడే రాజధాని అని సమాధానం చెప్పారన్నారు.పార్టీకి కష్టపడి అంకితభావంతో పనిచేసే నాలాంటి వారిని,విడనాడి బినామీలను మంత్రి నాగార్జున దగ్గరకు చేర్చుకున్నారన్నారు. తిరుపతి దేవస్థానానికి వెళ్లేందుకు కూడా కనీసం టిక్కెట్లు కూడా అందని స్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నేను ఎప్పుడూ తిరుమల-తిరుపతి దేవస్థానం టిక్కెట్లు అమ్ముకోలేదని పదిమందికి ఉపయోగపడే విధంగా చేయాలనుకున్నానే తప్ప,అది కూడా గ్రహించని నాయకుల విషయం వేరే చెప్పాల్సిన అవసరం లేదన్నారు.శ్రీవిఠలేశ్వర స్వామి వారి దేవస్థానం పక్కనున్న నివేశన స్థలాలలో ఐదు సంవత్సరాలైనా మౌలిక వసతులు కల్పించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు.ఆ ప్రాంత వాసుల బాధలు వర్ణనాతీతమన్నారు.తదుపరి మీ కార్యాచరణ ఏమిటని మేజర్ న్యూస్ ప్రతినిధి అడిగిన పిదప ఆయన మాట్లాడుతూ బీసీ వర్గాలకు,అందునా చేనేత కార్మికులకు పార్టీలో సముచిత స్థానం కల్పి స్తానని ఎవరు హామీ గా తెలియజేస్తారో,ఆ విషయా న్ని,తన బంధువులు,మిత్రులు, శ్రేయోభి లాషుల తో చర్చించి నిర్ణయం తీసుకుంటానన్నారు.ఏ పార్టీలో తాను ఉన్న అంకిత భావంతో,దృఢ సంకల్పంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కుమారి శ్రీనివాసరావు ఘంటా పథంగా తెలిపారు. ఈ సమావేశంలో పలువురు వైసీపీ నాయకులు,శ్రీనివాసరావు శ్రేయోభి లాషులు,బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆత్మీయ సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం బెంగుళూరు నగరంలో తెలుగుదేశం నాయకుల అధ్వర్యంలో నిర్వహించిన టిడిపి ఆత్మీయ సమావేశంలో కనిగిరి మాజీఎమ్మెల్యే, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొవిలంపాడు గ్రామానికి చెందిన ఆమడసాని బాలకేశవరెడ్డి, సయ్యద్ దౌలత్ బాషా, షేక్ రజాబ్ బాషా(తెలుగుయువత అధికార ప్రతినిధి) గ్రామకమిటీ



అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ తదితరులు అధ్వర్యంలో పాల్గొని డాక్టర్ ఉగ్రను సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం జనసేన గెలుపుకోసం కష్టపడి పనిచేసి భారీ మెజారిటీ సాధించాలని రాష్ట్రంలో వైసీపి దుర్మార్గపుపాలన నుండి ప్రజలకు విముక్తి కలిగించి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రామరాజ్యం స్థాపనకు టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వసాధనకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా కన్నెగంటి

మార్టూరు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కన్నెగంటి శ్రీనివాసరావు, అర్వపల్లి కౌశిక్‌లు నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆమోదించినట్లు మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యక్షులుగా మార్టూరుకు చెందిన చెరుకూరి అంజి



బాబు(మార్టూరు), గుడివాడ సుబ్రహ్మణ్యం(మార్టూరు), కార్య నిర్వాహక కార్యదర్శులుగా అర్వ శ్రీనివాసరావు (వలపర్ల), తిరువీధుల మస్తాన్ రావు(కోలలపూడి), అర్వపల్లి సురేంద్ర (మార్టూరు), కార్యదర్శిలుగా మారం సాయికుమార్ (మార్టూరు), గట్టా మానదీరావు, అర్వపల్లి మల్లికార్జున రావులు నియమితులయ్యారని పేర్కొన్నారు.

## మినీ జాబ్ మేళాకి విశేష స్పందన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారత చైతన్య యువజన పార్టీ ప్రకాశం జిల్లా సమన్వయ సారధి కమ్మనేతుల విజయరామరాజు అధ్యక్షతన జరిగిన మినీ జాబ్ మేళా కార్యక్రమం గిద్దలూరు పట్టణంలో విజయవంతంగా జరిగినది. గత వారం రోజులుగా జాబ్ మేళా కార్యక్రమాన్ని వివిధ గ్రూపులలో వివిధ పత్రికలలో పబ్లిసిటీ చేయగా వెబ్ పేజీ ద్వారా 224 అప్లికేషన్లు రావడం జరిగినది. అందులో సోమవారం 162 మంది అభ్యర్థులు వీడియో కాల్స్, జూమ్ యాప్ ద్వారా వివిధ ప్రాంతాల నుంచి ఇంటర్వ్యూకు హాజరవ్వడం జరిగినది. వీరిలో నుండి ప్రస్తుతానికి 52 మందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు జీవిత కన్సల్టెన్సీ, చైర్మన్ రాము ద్వారా ఇప్పించడం జరిగినది. అపాయింట్మెంట్ తీసుకున్న వారు మార్చి ఒకటో తారీకు లోపు ఆయా సంస్థలలో ఉద్యోగులుగా నియమితులవుతారు. మార్చి 15వ తారీకు తర్వాత ఐటీ పరమైనటువంటి ఉద్యోగాలు కూడా సుమారు 50 ఉద్యోగాలు గిద్దలూరు పరిసర ప్రాంత విద్యార్థులకు ఇప్పించడానికి బీసీవై పార్టీ సై అంటుంది బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయ్య యాదవ్ అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థి భవిష్యత్తుకు ఉద్యోగ భద్రతను కల్పిస్తూ పార్టీ విధివిధానాలను ప్రజాక్షేత్రంలోనికి తీసుకెళ్ళేందుకు గిద్దలూరు నియోజకవర్గం కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని ప్రకాశం జిల్లా సమన్వయ సారధి కమ్మనేతుల విజయరామరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఆర్ కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ జి.గోపాల్ యాదవ్, లింగం రాజేష్, బీసీవై పార్టీ కార్యకర్తలు చెన్నబోయిన రామకృష్ణ, పెరగాని సుధాకర్, కమతం రమేష్, పందన బోయిన హరికృష్ణ, అభ్యర్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

## నారాయణస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.22,30,423లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం హుండీల ఆదాయం 22,30,423 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి గిరిరాజు నరసింహంబాబు తెలిపారు. సోమవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయ ధర్మాదాయ శాఖఅధికారి అనిల్ పర్యవేక్షణలో వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ



సమక్షంలో హుండీ లెక్కింపు జరిగినది.ఈసందర్భంగా 27-9-2023 నుండి 26-2-2024 వరకు అనగా 152 రోజులకుగాను ప్రధాన హుండీ అన్నదాన హుండీల ద్వారా 22,30,423 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ అధికారులు అనిల్, నరసింహంబాబు, చైర్మన్ చినఆదినారాయణ, స్థానికులు యం.నారాయణరెడ్డి, కె.వెంకటరావు, పి.నారాయణరావు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## గడ్డం మస్తాన్ వలికీ రషీద్ శుభాకాంక్షలు

మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శిగా ఎంపికైన గడ్డం మస్తాన్ వలికీ మా వెల్ఫే సొసైటీ అధ్యక్షులు షేక్ మొహమ్మద్ రషీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ రషీద్



మాట్లాడుతూ చిన్నస్థాయి నుండి అంచెలు అంచెలుగా కష్టపడిన గడ్డం మస్తాన్ ఎంతోమందికి ఆదర్శమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మొగల్ అబ్దుల్లా అహ్మద్, ఎస్బిఐ అబ్దుల్లా, ఏసీ టైలర్ ఖాసీం బుడే పాల్గొన్నారు.

## ముస్లింలను మరోసారి దగా చేసిన చంద్రబాబు

మార్టూరు, మేజర్‌న్యూస్: ముస్లింలను మరోసారి చంద్రబాబు దగా చేశారని రాష్ట్ర కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలను చంద్రబాబు మరోసారి దారుణంగా దగా చేశారనీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముస్లిం మైనార్టీ కార్యదర్శి గడ్డం మస్తాన్వలి ఎన్నికల్లో కోసం టిడిపి ప్రకటించిన 94 మంది అభ్యర్థులు జాబితాలో కేవలం ఒక ముస్లిం నాయకుడు మాత్రమే అవకాశం కల్పించాలని రాష్ట్ర కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి మండి పడ్డారు.ఈ మేరకు ఆయన శనివారం ప్రకటన విడుదల చేశారు చంద్రబాబు రాజకీయ జీవితమంతా ముస్లింలకు మోసం చేస్తున్నారనీ ఆరోపించారు.



వైయస్సార్ వైఎస్ఆర్‌సీపీ అధినేత ప్రకటించిన అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్‌లో ఆరుగురిని ముస్లింలను అవకాశం ఇవ్వటం గొప్ప విషయం అన్నారు. క్యాబినెట్ నుంచి నామినేట్ పదవుల వరకు ముస్లింలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని గడ్డం మస్తాన్ వలి వివరించారు. ఇప్పటికైనా టిడిపిలోని ముస్లింలు నేతలు కళ్ళు తెరిచి పార్టీకి రాజీనామా చేసి మైనార్టీలు సుమిచితంగా స్థానం ఇస్తున్న వైఎస్ఆర్సిపికిలోకి రావాలని ఆయన హితువు పలికారు. రాష్ట్ర మైనార్టీ సెక్రెటరీ గడ్డం మస్తాన్ వలి, బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, మట్లపూడి బాజీవలి, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ రివిజనల్ కోఆర్డినేటర్ ఇమామ్ హుస్సేన్ తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తున్న వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి



అద్దంకి, మేజర్ న్యూస్‌ఫ కుల మతాలకు అతీతంగా ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తూ అంకితభావంతో పనిచేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం పార్టీ కార్యాలయం నందు జరిగిన సిద్ధం పోస్టర్ ఆవిష్కరణ అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పెత్తందారులు ఎంతమంది కలిసి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ని ఏమీ చేయలేరని తిరిగి మరలా ప్రభుత్వాన్ని నెలకొల్పుతామని ధీమా వ్యక్తం చేశారు. పేదలకు మెరుగైన పాలన అందించిన వారిలో ఎన్టీఆర్, వైయస్సార్ తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే మేలు చేశారన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు చెప్పుకోవటానికి ఒక్క పథకమైన ఉందా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో పుట్టిన బిడ్డ నుంచి అవ్వ తాతల వరకు అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచారని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో 98 శాతానికి పైగా అమలు పరిచారని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ఎంతమంది పెత్తందారులు కలిసి వచ్చిన తిరిగి మరలా వైకాపా ప్రభుత్వమే ఏర్పడుతుందన్నారు. తనపై ఎంతో నమ్మకంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అద్దంకి నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పారని ఆయన నమ్మకాన్ని నిలబెడతానని ఇంచార్జ్ హనిమిరెడ్డి అన్నారు. అద్దంకిలో కొందరికి పార్టీ బాధ్యతలు అప్పజెప్పితే పార్టీని కార్యకర్తలను మోసం చేసి పక్క పార్టీలకు వెళ్లారని ఘాటుగా స్పందించారు. తాను అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి మూడు నెలలు మాత్రమే అయిందన్నారు. పార్టీ కార్యక్రమాల నిమిత్తం గ్రామాల్లోకి వెళ్లిన సమయంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని, తమలో ఒకటిగా భావించి తనకు మద్దతు పలుకుతున్న నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని నమ్ముకుని ఉన్న నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎటువంటి కష్టం రానివ్వనని అన్నారు.

## ఏబీఎం ఆస్తులను వెంటనే క్రైస్తవులకు అప్పగించాలి

### - సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆరు మండలాల పాస్టర్ల పెద్ద ఎత్తున నిరసన

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ఏబీఎం ఆస్తులను క్రైస్తవులకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ క్రైస్తవ సంఘాలు సోమవారం ఆందోళన బాట పట్టారు.స్థానిక బస్టాండ్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి పెద్ద ఎత్తున సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దొంగ పత్రాలు సృష్టించుకుని అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని కోట్లు కూడబెట్టుకున్నారని వారు ఆరోపించారు. వెంటనే అక్రమ కట్టడాలను కూల్చివేసి, ఏబీఎం హైస్కూల్ గేట్లు తెరవాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను కోరారు. పలుమార్లు అధికారులకు విన్నవిచ్చిన పట్టించుకోవట్లేదని, పట్టించుకోకపోతే, వేల సంఖ్యలో





దళిత క్రైస్తవుల మరియు పాస్టర్ల ఆధ్వర్యంలో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రతో సబ్ కలెక్టర్ మాట్లాడి మీ సమస్యకు ఒక వారం సమయంలో పరిష్కారం జరుగుతుందని క్రైస్తవులకు హామీ ఇవ్వడంతో సమతించిన పాస్టర్లు వెనుతిరిగారు.ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ ఫెలోషిప్ డైరెక్టర్ దేవానందం, న్యాయవాది చిలక చక్రవర్తి, పాస్టర్‌లు అబ్రహం, గుర్రం శేఖర్, జెడి, లక్ష్మయ్య, పాస్టర్ ఆండ్రూస్, ఆదం, బూదాల రాజేష్, ఆరు మండలాల పాస్టర్లు, మహిళలు, దళిత నాయకులు సుమారు 200 మంది పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండ టిడిపి

### - పేదల ద్రోహి జగన్ రెడ్డి - గరికపాటి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అన్నదాతలకు, పేద ప్రజల కు అండ టిడిపి అని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. వైకాపా ప్రభుత్వంహయాంలో రాష్ట్రాన్ని కి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మండలంలోని పులిపాడు గ్రామంలోని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు



గుద్దేటి నారాయణరెడ్డి, ఏరేసి పుల్లారెడ్డి, ఏరేసి శ్రీనివాస్ రెడ్డి, పంది రాజయ్య, మూడావత్ కాశయ్య నాయక్, గోళ్ళ గోపి, వేదాల కాశిరాజు, కాటూరి సామేలు, పోసిపోగుల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుమిషన్ శిక్షణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం, పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ఎగువ,దిగువవర్గాలలో ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు మాస్టర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి తరువాత వారికి ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వటం జరుగుతుంది. ఇందుకు గాను అభ్యర్థులు కనీసం 5వ తరగతి సర్టిఫికెట్ ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు అర్హులుగా తీసుకోవడం



జరుగుతుందని మాస్టర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు 9247266858 ఈ నంబర్‌కి సంప్రదించాలని మోహిద్దీన్ తెలిపారు.

## చంద్రబాబుతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

### - చైర్మన్ నారపుశెట్టి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రం బాగుపడాలన్నా, యువతి, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకాలన్న చంద్రబాబుతోనే సాధ్యం అని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. దర్శిలోని గీతాంజలి డిగ్రీ కళాశాలలో మై ఫస్ట్ ఓటు ఫర్ సి.బి.ఎన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పిచ్చయ్య మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు



సియంగా ఉన్నప్పుడు విద్యను ఎంతో ప్రోత్సహించారాని, యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానిఅన్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీని ఏర్పాటు చేసి పలు బహుళ జాతి సాఫ్ట్వేర్ కంపెనీలను తీసుకు వచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడాని అన్నారు. యువతకు ఆలోచించి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మొదటి ఓటును సైకిల్ కి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం దర్శి వారియర్స్ టీం సభ్యులు కల్లూరి సుబ్బు, పుల్లలచెరువు చిన్నా, శోభారాణి, సతీష్, కోటి, వీర నాగిరెడ్డి, శ్రీనాథ్, సుబ్బయ్య, అంజి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశాయిపేట పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయితీ కార్యాలయం వద్ద గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు ప్రజలతో మాట్లాడుతూ మన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా అని అడిగి



తెలుసుకున్నారు. సర్పంచ్ లేళ్ళ శ్రీధర్, కార్యదర్శి సహకారంతో నివాసన స్థలాల, వీధి లైట్ల, రోడ్ల, గృహ నిర్మాణ మొదలగు గ్రామ సమస్యలు త్వరలో పరిష్కరిస్తానని వారికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రూతమ్మ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, బొడ్డు సుబ్బారావు, ఆర్‌బికే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, గవిని వెంకట్రావు, పులి శ్రీనివాసరావు, బండికళ్ళ నరేష్, ఆవుల కొండలు, తేళ్ల రాంబాబు, బోయిన రాఘవ, ముచ్చు దేవేంద్ర, రత్నారెడ్డి, సజ్జ పవన్, తదితరులు పాల్గొన్నారు.

## సేవ గుణం ప్రతి ఒక్కరు అలవార్చుకోవాలి: బూచేపల్లి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలో లైన్స్ క్లబ్ దర్శి స్నేహ సంస్థ ఆధ్వర్యంలో పేదలకు సహాయ సహకారాలు అందించడం గర్వించదగ్గ విషయమని దర్శి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ బూ చేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. దర్శి నగర పంచాయతీలోనీ పిజిఎన్ తాలూకా క్లబ్ కాంప్లెక్స్ లో లైన్స్ క్లబ్ దర్శి స్నేహ అధ్యక్షుడు తమ్మవరపు ఫణి బాబుఅధ్యక్షతన జరిగిన లైన్స్ క్లబ్, దర్శి స్నేహ ప్రమాణ స్వికారోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శివప్రసాద్ రెడ్డి తన మాట్లాడుతూ తమ సంస్థ కూడా పేదవాళ్ళకి సహాయ సహకార అందిస్తుందని పేదలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామని



ఆయన అన్నారు. లైన్స్ క్లబ్ దర్శి స్నేహ సంస్థ దినదినాభివృద్ధి చెంది సభ్యులు ఎక్కువ మంది చేరి పేదవారిని అభివృద్ధి దిశలో నడపాలని ఆయన సూచించారు. అనంతరం లైన్స్ క్లబ్ దర్శిస్నేహసంస్థ చార్టేడ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన తమ్మవరపు ఫణి బాబును, చార్టెడ్ సెక్రెటరీ పానుగంటి సత్యనారాయణ గుప్తాను, చార్టెడ్ ట్రెజరీ గుడిపాటి అశోక్ లను బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ముండ్లమూరు మండలం పెద్దఉ ళ్లగల్లు గ్రామానికి చెందిన అంగన్వాడి సెక్టార్ కు సంబంధించిన ఏడు అంగన్వాడి స్కూల్లుకు 106కుర్చీలను అంగన్వాడి టీచర్లకు పంపిణీ చేశారు. అలాగే దర్శి మండలం కు చెందిన పదివేల రూపాయలు విలువ చేసే ఐదు బీపీ మిషన్లను శివ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ దర్శి స్నేహ సంస్థ ప్రెసిడెంట్ ఫణి బాబు, సెక్రటరీ సత్యనారాయణ గుప్తా, ట్రెజరర్ అశోక్ లు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిను శాలువా కప్పి, బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలికలు ప్రదర్శించిన భరతనాట్యం కోలాటం సభ్యులనుఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లైన్ విద్యాసాగర్ రెడ్డి, సోమువెంకటేశ్వర్ రెడ్డి, లైన్స్ క్లబ్ దర్శి స్నేహ సభ్యులు జిల్లా రాష్ట్ర లైన్స్ క్లబ్ సంస్థ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ అందుకున్న వేటపాలెం వాసి

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఇండియా ప్రైడ్ అవార్డ్స్ వారు ప్రత్యేక స్థాయిలో ఔత్సాహిక యువ వ్యవస్థాపకులను ప్రోత్సహిస్తూ వారి వారి రంగాల్లో విశేష కృషి చేసే, యువ వ్యాపారవేత్తలకు ప్రధానం చేసే ఇండియన్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ - పొలిటికల్ డిజిటల్ స్ట్రాటజిస్ట్ అఫ్ ది ఇయర్ 2024 ను వేటపాలెం వాసి చందు వెంకట సతీష్ ను వరించడం విశేషం. పొలిటికల్ ఇంజనీర్ వ్యవస్థపాకులు చందు వెంకట సతీష్ బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామన్నపేటకు చెందిన దిగువ మధ్యతరగతి చేనేత కుటుంబానికి



చెందిన మేత కార్మికులు సుబ్బులు రమణయ్య దంపతుల పెద్ద కుమారుడు. పొలిటికల్ ఇంజనీర్ సంస్థ ద్వారా జాతీయ, ఆంధ్ర, తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ రాజకీయ నాయకులతో కలిసి పనిచేస్తూ వారికి అత్యుత్తమ సేవలను అందించేందుకు డిజిటల్ రంగంలో వారిని నియోజకవర్గ ప్రజలతో నిత్యం అనుసంధానం అయ్యేలా చేస్తూ రాజకీయ నాయకత్వ శిక్షణలో సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నారు . కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ నెల 24 న వ తేదీ శనివారం నిర్వహించిన అవార్డు ప్రధాన ఉత్సవంలో దేశ నలుమూలల నుంచి వచ్చిన ఉత్సాహక యువ వ్యాపారవేత్తల కరతాళ ధ్వనుల మధ్య ప్రెసిడెంట్ అఫ్ ఇండియా నుండి నారీశక్తి అవార్డు పొందిన రాధాదేవి గారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు రావడానికి తోడ్పాటునందించినటువంటి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గురువులు తనపై విశ్వాసం ఉంచిన నాయకులకు, సంస్థ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఓట్ల కోసమే జగన్ ఆడపడుచుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారు

పొదిలి ,మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడపడుచుల పట్ల కాపట ప్రేమ చూపిస్తున్నారని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ విమర్శించారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి కార్యకర్తలు 40 రోజులు విధులు బహిష్కరించి రోడ్లపైకి వచ్చి ఆందోళన నిర్వహిస్తే వాళ్ల సమస్యలను పరిష్కరించకపోగా మహిళలనే కనీస జాలి కూడా



చూపకుండా పోలీసులతో కర్కశంగా కొట్టించాలని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఈ సందర్భంగా అనిల్ గుర్తు చేశారు. డ్వాక్రా గ్రూపులో ఏర్పాటుచేసి మహిళలు తమ కాళ్లపై స్వశ క్తిగా నిలబడేలా చేశారని పేర్కొన్నారు. ఆడపడుచుల పట్ల కనీస గౌరవం లేని సీఎం జగన్ కు రానున్న ఎన్నికల్లో ఆడపడుచులు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

## పొత్తిళ్ళ బిడ్డ నుంచే ఆరోగ్య రక్ష

పొదిలి, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడీ కేంద్రాలలో పొత్తిల్ల బిడ్డ దశ నుంచే ఆరోగ్య రక్ష కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ సుధామారుతి చెప్పారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పొదిలి మండలంలోని కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమంతో పాటు, కేంద్రాలలోని బిడ్డలకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుధామారుతి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరు సంవత్సరాల వయసు వచ్చే వరకు వారి ఆరోగ్య స్థితి గతులను ఆ కార్డులలో నమోదు చేయటం జరుగుతుందని తెలిపారు. పుట్టినప్పటి బిడ్డ బరువుతో పాటు, ప్రతి నెలా వృద్ధి బరువు, ఎత్తు నమోదు చేస్తారన్నారు. ఏదైనా ఆరోగ్య పరమైన సమస్యలు వచ్చినపుడు బిడ్డలను గ్రామాలకు వచ్చే ఫ్యామిలీ డాక్టర్ వద్దకు తీసుకవెళ్ళే సమయంలో ఈకార్డులను కూడా తీసుకవెళ్ళాలని సూచించారు.

## నిరుద్యోగులకు జీవన ఉపాధి కల్పించిన సీఎం జగన్మోహన్ రెడ్డి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి 2019లో అధికారం వచ్చిన తర్వాత వెనువెంటనే సచివాలయ వ్యవస్థను కల్పించి ఎంతోమంది నిరుద్యోగులకు జీవన ఉపాధి కల్పించిన సీఎం జగన్మోహన్ రెడ్డి అని డెమోక్రసీ అసోసియేషన్ ఆఫ్ ఏపీ గ్రామ వార్డు సచివాలయం 69 బార్ 21 ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న వార్డు సచివాలయ సిబ్బంది బదిలీలను తాత్కాలికంగా బదిలను నిలిపివేయాలని ఆయన తెలిపారు.



ఉద్యోగుల అభిప్రాయాల ఇష్టంతోనే బదిలీలు చేపట్టాలని రికార్డ్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ స్థాయి వరకు స్కేలు పెంచాలని సచివాలయ ఉద్యోగుల జాయినింగ్ సమయం నుంచి రెగ్యులర్ చేస్తూ ఏరియాస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని జిల్లా అధ్యక్షుడు షరీఫ్ కోరారు పరిశుద్ధ కార్యదర్శులు ఉద్యోగ సమయాన్ని సచివాల ఉద్యోగుల సమయానికి మార్చాలని ఈ సందర్భంగా కోరారు. ఉద్యోగ సమయంలో ఎవరైనా ఆకస్మాత్తుగా మరణించిన వారికి ఎక్సిగేసియా ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు పేదల కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలే ఒక వరం కల్పించి వాటిని సచివాలయం ద్వారా ప్రజలకు అందించిన ఘనత కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని జిల్లా అధ్యక్షుడు షేక్ షరీఫ్ ఈ సందర్భంగా తెలిపారు.

## రోడ్డు నిబంధనలను అతి క్రమిస్తే కఠిన చర్యలు

కొనకనమిట్ల ,మేజర్ న్యూస్ : వాహనదారులు రోడ్డు నిబంధనలను



అతిక్రమిస్తే ఖఠిన చర్యలు తప్పు అని ఎస్సై కే మాధవరావు హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రమైన కొనకన మిట్టలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన ధ్రువ పత్రాలు లేని పది వాహనాలపై చలానాలు విధించడంతోపాటు, పబ్లిక్ ప్లేస్ లో మద్యం సేవిస్తున్న మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చీమకుర్తిలో ఇంటర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సిఐ

### – పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మార్చి 1 నుంచి 20వ తేది వరకు జరుగు ఇంటర్ పరీక్షలు నిర్వహించే కేంద్రాలను చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు సోమవారం



పరిశీలించారు. పరీక్షలు నిర్వహించే ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు గురుకుల బాలిక పాఠశాలలో పరీక్షలు వ్రాసే విద్యార్థులకు మౌలిక వసతుల ఏర్పాటు గురించి ఉపాధ్యాయుల నుండి అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని,.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు తెలియజేశారు.

## వలసలు నివారణకు ఉపాధి హామీ పనులు: సర్పంచ్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కూలీల గతంలో పనులు లేక వలసలు వెళ్ళేవారని వలసలు నివారణకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టిందని పోలవరం సర్పంచ్ నంబూరి యేసు అన్నారు. ఆ గ్రామంలోని పెద్ద చెరువులో ఉపాధి హామీ పనుల ను సర్పంచ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ కూలీ లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఎన్.ఆర్.జి.ఎస్ సిబ్బందిని కోరారు. పని చేసే ప్రదేశంలో మంచి నీరు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. పనికి వచ్చే కూలీలకు ఎంత పని చేయాలో తెలియ చేయాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దాస్, కూలీలు పాల్గొన్నారు.

## ఘనంగా అహన్ ప్రజాద్ జన్మదిన వేడుకలు

పొదిలి,మేజర్ న్యూస్ : టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి



యలమంద కుమార్తె దేవి శెట్టి శివ కళ్యాణి ,అమర్ స్వరూప్ ల కుమారుడు అహన్ ప్రజాద్ మొదటి పుట్టినరోజు వేడుకలు స్థానిక విశ్వనాథపురం లోని బిఎల్ఎన్ గ్రాండ్ లో ఘనంగా నిర్వహించారు. ఆవులూరి యలమంద, మాజీ జెడ్పిటిసి ఆవులూరి కోటేశ్వరి ల మనవడు అహన్ ప్రజాద్ జన్మదిన వేడుకల కార్యక్రమంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

## డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో నిర్మించిన డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు సోమవారం పంచాయతీరాజ్ అధికారులు పరిశీలించారు. ఈ నిర్మాణ పనులు వేగవంతం చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఈ కాలువను కొలతలు వేసి దాని అంచనా విలువను కూడా చేపట్టాలన్నారు అయితే చేసే పని నాణ్యత లోపించకుండా పని చేయించుకోవాలని చేసే పనిలో నాణ్యతమైన మెటీరియల్తో ఈ పనులు చేపట్టాలన్నారు వారం రోజులు లోపు ఈ నిర్మాణం పూర్తి చేయాలని పంచాయతీరాజ్



అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, ఆ గ్రామ సర్పంచ్ పాలేటి వెంకటరత్నం, పాలేటి రవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## 150 మందికి ఉచిత కంటి పరీక్షలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: రావూరి వినీల 37 జయంతి సందర్భంగా సోమవారం ఉదయం స్థానిక బ్రహ్మంగారి గుడి ఆవరణలో రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు శంకర కంటి ఆసుపత్రి వారి సహకారం తొ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. శిబిరంలో మొత్తం 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో సుమారు 78 మందికి శుక్లనికి ఆపరేషన్ అవసరం అని వైద్యులు



గుర్తించారు వారిని ఆసుపత్రి వారి బస్సులో గుంటూరు ఆసుపత్రికి తరలించారు. వారందరిని ఆపరేషన్ అనంతరం తీసుకువచ్చి ఆసుపత్రి వారే మరల టంగుటూరు లో వదిలిపెట్టడం జరుగుతుంది అని వినీల ఫౌండేషన్ చైర్మన్ రావూరి తిరుమల రాధా కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు రావూరి చంద్రశేఖర్, మురళి కృష్ణారెడ్డి, కావ్య సిబ్బంది రాజకుమార్, వినీల ఫౌండేషన్ సభ్యులు రావూరి రమేష్ బాబు, గోపి సాయి కృష్ణ, బైసాని సుబ్బారావు, ప్రసాద్, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రక్షణ సువార్త సభలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: కల్వరి ప్రసన్నత మినిస్ట్రీస్ వారి నిర్వహణలో పెద్ద దోర్నాలలో జీసస్ హీలింగ్ టెంపుల్ పాస్టర్ సింగ్ ఏసన్న మందిరం దగ్గర రక్షణ సువార్త సభలు ఈనెల 27, 28, 29 మంగళ, బుధ, గురువారాల్లో ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు జరుగుతున్న ఈ సభలకు ముఖ్య దైవ వర్తమానికులుగా పాస్టర్ తాజుద్దీన్ మసీహ్ (విశాఖపట్నం), పాస్టర్ సాయిలన్న (తెలంగాణ), పాస్టర్ పాల్ కిశోర్ (నంద్యాల) నుండి రానైయున్నారు. కావున క్రైస్తవ సహోదరి, సహోదరులు భారీఎత్తున పాల్గొని ఈ సభలు జయప్రదం చేయాలన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతికి నివాళులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు షేక్.నాయబ్ రసూల్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సోమవారం మార్కాపురంలోని వారి నివాసానికి వెళ్లి ఉపాధ్యా యుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వం తరపున అందవలసిన సౌకర్యాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## సాధన జూనియర్ కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కృష్ణచైతన్య

మార్కాపురం, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. సోమవారం మార్కాపురంలోని సాధన జూనియర్ కాలేజీలో జరిగిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి



చదివి నైపుణ్యం పెంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం కళాశాల యాజమాన్యం, సిబ్బంది కృష్ణ చైతన్యని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, సిబ్బంది, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవోస్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

మార్కాపురం, మేజర్‌న్యూస్: రెవిన్యూ డివిజనల్ కార్యాలయం ఎదుట నూతనంగా నిర్మించినటువంటి ఎన్జీవో షాపింగ్ కాంప్లెక్స్‌ను మార్కాపురం శాసన సభ్యులు గిద్దలూరు నియోజకవర్గ సమన్వయ కర్త నాగార్జున రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ సంన్వయ కర్త అన్నా రాంబాబు, సబ్ కలెక్టర్ మీన రాహుల్, మార్కాపురం



మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ, రాష్ట్ర ఉద్యోగ సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ శివారెడ్డి, జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు శరత్, సెక్రెటరీ కృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్ సలీం, సంఘం సభ్యులు తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అబాకస్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

టంగుటూరు, మేజర్‌న్యూస్: విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్స్ వారు జిల్లా స్థాయిలో నిర్వహించిన అబాకస్, వేద గణిత నందు శ్రీ చైతన్య హైస్కూల్, టంగుటూరు నుండి ముగ్గురు విద్యార్థులు గెలుపొందారు. స్టార్ జూనియర్స్ లెవల్-3 నందు బి.గీతిక జిల్లా స్థాయి 2వ ర్యాంక్ జూనియర్ స్థాయి -3 నందు పి.శశి తేజ జిల్లా స్థాయి 1వ ర్యాంక్, వేద గణితం జిల్లా స్థాయి -3 నందు పి.ప్రియ దర్శన్ జిల్లా స్థాయి 1వ




ర్యాంక్ పొందారు. వీరు మార్చి 10వ తేదీ విజయవాడ నందు జరగబోవు రాష్ట్ర స్థాయి పరీక్షలకు ఎన్నికకాబడ్డరు. పాఠశాల కరస్పాండెంట్ వి.వి.రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.వెంకాయమ్మ, పాఠశాల అకడమిక్ డైరెక్టర్ వి.వి.రాజసింహ, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసించారు.

## యువతను మోసం చేసిన సీఎం జగన్

### – టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాషా

పొదిలి,మేజర్‌న్యూస్: యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేశారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు.జగన్ ప్రభుత్వంలో అమ్మవడి పథకం అంతా



మోసమని విమర్శించారు.జాబ్‌క్యాలెండర్‌లో ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో సిఎం జగన్ డ్రగ్స్ మాఫియా వంటి వాటిని ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చే సమయం త్వరలో ఉందన్నారు.సమావేశంలో ఎస్సీసెల్ అధ్యక్షులు జ్యోతి మల్లికార్జున,పట్టణ తెలుగుయువత అధ్యక్షులు నారాయణ,పట్టణ ఉపాధ్యక్షులు సుబ్బయ్య, ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీను,మైనార్టీ నాయకులు మహమ్మద్,ఆర్యవైశ్య సంఘం నాయకులు దివ్వెల మురళి తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌మోసాలను గుర్తించండి: ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 32వ వార్డులో తెలుగు దేశంపార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బాబుషూరిటీ- భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయినగర్ 7, 8 లైన్లలో గడప గడపకు తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించిన నాగేశ్వరరావు ప్రజలకు వివరించారు. ఆయన





మాట్లాడుతూ రాజధాని అమరావతి విషయంలో జగన్ చేసిన మోసాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా నాగేశ్వరరావు కోరారు. సంపూర్ణ మద్యపాన నిషేధం, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ లాంటి హామీలు అమలు చేయకుండా ప్రజలకు తీరని అన్యాయం చేశారని అన్నారు. వైసీపీ నాయకులు కొత్త అబద్ధాలు, కుట్రలతో మళ్లీ ప్రజల్లోకి రాబోతున్నారని హెచ్చరించారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో నిలదీయాలన్నారు. ఈ ఐదేళ్లలో అక్రమంగా సంపాదించిన సొమ్మును ఓటర్లకు పంచి మళ్లీ అధికారంలోకి రావాలన్నదే జగన్ ఆలోచన అని, ప్రజలు ఈసారి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**కందుకూరును ముక్కలు చేసి..**

24 మండలాల కందుకూరు రెవెన్యూ డివిజన్ ను ముక్కలుగా చేసి, కేవలం 7 మండలాలతో సరిపెట్టారని దాని ఫలితంగా కందుకూరు నుంచి ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కొక్కటిగా తరలిపోవడానికి ప్రస్తుత పాలకులే కారణమని నాగేశ్వరరావు విమర్శించారు. కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపటం పెద్ద పొరపాటని, దానివల్ల కలిగే దుష్ఫలితాలు ఇప్పుడిప్పుడే ప్రజలకు తెలుస్తున్నాయని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం రాగానే కందుకూరును ప్రకాశం జిల్లాలో కొనసాగిస్తానన్న చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీని నాగేశ్వరరావు గుర్తుచేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నతనను సంప్రదించాలని పార్టీలకు అతీతంగా అండగా నిలబడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, వార్డు నాయకులు ఉన్నం వీరాస్వామి, డబ్బుగోట్టు మల్లికార్జున, దామా వెంకటేశ్వర్లు,నాయకులు గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ మున్నా, ముచ్చు వేణు, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ ఫిరోజ్, అత్తంటి శివకృష్ణ, మచ్చ మనోహర్, గుమ్మ శివ, వేముల ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో జగనన్న తిరిగి సీఎం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలతో రాష్ట్ర ప్రజలు తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపిస్తారని నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా సోమవారం స్థానిక దేవాంగపురి పంచాయితీ పరిధిలోని సచివాలయం-1లో ప్రజలకు వైసీపీ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన చేపడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో జంజనం శ్రీనివాసరావు, గవిని శ్రీనివాసరావు, ఆసాది అంకాలరెడ్డి, బొడ్డు సుబ్బారావు, పృధ్వి ధనుంజయ్, పన్నెం వరప్రసాద్, పృధ్వి వెంకట



సుబ్బారావు, నాసిక హనుమంతరావు, గుత్తి శ్రీనివాసరావు, సప్రం లవ్‌కుమార్, మాచర్ల హేమంత్‌కుమార్, అలక వరప్రసాద్, మాచర్ల రాజేశ్వరరావు, చల్లా జోగేశ్వరరావు, పన్నెం దుర్గామహేష్, ఎరిచర్ల సంతోష్, మంకెన అశోక్, లేళ్ళ ప్రభాకర్, గుత్తి హరీష్, ఆసాది వెంకటేశ్వరరెడ్డి, నాదెండ్ల కోటేశ్వరరావు, బిట్రా శ్రీనివాసరావు, ఎరిపిల్లి రమణ, బుర్ల మురళీకృష్ణ, పర్వతనేని శ్రీనివాసరావు, మేడిబోయిన రత్నారెడ్డి, గుంటూరు వెంకట సుబ్బారావు, దివి జయరాం, మండా గిరీష్, శీలం వెంకటేశ్వరమ్మ, అక్కల శ్రీనివాసరెడ్డి, మచ్చు సువార్త, పిట్టు నాగిరెడ్డి, తేళ్ళ రాంబాబు బక్కా అద్దంకి రెడ్డి, బక్కా శివప్రసాద్‌రెడ్డి, కావూరి బాలకోటిరెడ్డి, మారుబోయిన ప్రేమ్‌చంద్‌రెడి చప్పిడి రామచంద్రారావు, అందే సుబ్బరాయుడు, ముచ్చు దేవేంద్ర, సచివాలయ కన్వీనర్లు, వాలంటరీలు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాలంటరీల సేవలు మరవలేనివి

కారంచేడు, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రజల కోసం అందించిన సేవకులు వాలంటరీలు అని వారి సేవలు మరవలేనివని పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి యడం బాలాజీ అన్నారు. స్థానిక రామానాయుడు కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన వాలంటరీల వందన కార్యక్రమానికి యడం బాలాజి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యడం బాలాజీ మాట్లాడుతూ వాలంటరీల సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి సేవా



మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రధానం చేయడం ఆనందదాయకం అని ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల, నాయకులు, ఆత్మీయ సమావేశంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, జడ్పీటీసీ యార్లగడ్డ రజని, ఎంపీటీసీలు, మండలంలోని అన్ని గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటరీలు, మండల అధికారులు తదితరులున్నారు.

## గౌతమ్‌కు సునీల్ గౌతమ్ ప్రశంసలు

చీరాల, మేజర్ న్యూస్: హెచ్‌క్యూ డీజీ ఎన్‌సిసి లెఫ్టినెంట్ డైరెక్ట్ కమీషన్ మంజూరైన జి హరీష్‌ను కల్నల్ సునీల్ గౌతమ్ ప్రశంసించారు. స్థానిక రామాపురం సీఈసీ కళాశాల లో సోమవారం పిప్పింగ్ వేడుకను కల్నల్ సునీల్ గౌతమ్ కమాడింగ్ ఆఫీసర్ 23(ఏ) బిఎన్ఎన్‌సిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కల్నల్ సునీల్ గౌతమ్ మాట్లాడుతూ గత రెండేళ్ళుగా రామాపురంలోని సీఈసీలో ఎన్‌సిసి కార్యకలాపాలకు కేర్



టేకర్‌గా ఎంజీ కళాశాలకు చెందిన జి హరీష్ చూస్తున్నారని తెలిపారు. ఎన్‌సిసి క్యాడెట్ల రాణించేలా మార్గ నిర్దేశం చేసి ఎన్‌సిసి-బి మరియు ఎన్‌సిసి-సి సర్టిఫికెట్లు సాధించే విధంగా హరీష్ కృషి చేశాడని కొనియాడారు.

## 'సిద్ధం'సభాస్థలి, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



అద్దంకి, మేజర్ న్యూస్: కొరిసపాడు మండలం పిచికలగుడిపాడు సమీపంలో మార్చి 3వ తేదీన జరిగే సిద్ధం సభకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హాజరు కానున్న నేపథ్యంలో సభాస్థలి ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం పరిశీలించారు. సిద్ధం సభకు వచ్చే ప్రజలకు, గుంటూరు వైపు ఒంగోలు వైపు హైదరాబాద్ వైపు నుంచి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యల గురించి, విధులు నిర్వహించడానికి వచ్చే పోలీస్ అధికారులు, సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించడం గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పార్కింగ్ కు అనువైన ప్రదేశాలను గుర్తించి తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఎస్పీ తో పాటు చీరాల డిఎస్పి ప్రసాదరావు, ఎస్పి ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు, అద్దంకి రూరల్, టౌన్ సిఐ లు శివరామ కృష్ణారెడ్డి, కృష్ణయ్య, సంతమాగులూరు సిఐ నరసింహారావు, మార్టూరు సర్కిల్ సిఐ సీతారామయ్య, మార్టూరు సిఐ రాజశేఖర్ రెడ్డి చీరాల రూరల్ సిఐ సత్యనారాయణ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## భాజపా యువమోర్చ రాష్ట్రకార్యవర్గ సభ్యునిగా శ్రీరామ్



అద్దంకి, మేజర్ న్యూస్ : భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బల్లికురవ మండలం వెలమవారి పాలెం కు చెందిన బాపట్ల జిల్లా యువనాయకులు కమదాని శ్రీరామ్ ను నియమించారు. భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఏడుగురు కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. బాపట్ల జిల్లా నుంచి శ్రీరామ్ తో పాటు నెల్లూరు, కాకినాడ, శ్రీ సత్యసాయి, విశాఖపట్నం,తూర్పు గోదావరి,తిరుపతి జిల్లాలకు చెందిన వారి నియామకం జరిగింది.రాష్ట్ర భాజపా యువజన విభాగంలో పదవి పొందిన శ్రీరామ్ ను ఆ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## 'డా.మద్దాళి' కి జాతీయ పురస్కారాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అంతర్జాతీయ జీవన సాఫల్య పురస్కారం మరియు డాక్టరు.సి.నారాయణరెడ్డి జాతీయ కళారత్న స్ఫూర్తి సేవ పురస్కారంను చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మద్దాళి మాధవరావు పురస్కారంతో పాటు మెమెంటో, ప్రశంసాపత్రం, శాలువాలతో పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ప్రపంచ మాతృభాషా



దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్, ఎల్.సి.ఈ.యస్.ఫౌండేషన్ మరియు వివేకానంద విద్యావిహార్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పురస్కార వేడుకలను ఘనంగా నిర్వహించారు. పురస్కారాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు డాక్టరు.నాగరాజు, విధ్యావేత్త కొలకలూరి రవిబాబు, లిటిల్ చాంప్స్ అకాడమీ ఇండియా కె.బుచ్చేశ్వరరావు, నాట్య గురువు పావని చైతన్య, వివేకానంద విద్యావిహార్ కరస్పారెంట్ ప్రదీప్ శివసాయి చేతుల మీదగా డా.మద్దాళి మాధవరావు జాతీయస్థాయి పురస్కారాలను అందుకున్నారు. డా.మద్దాళి మాధవరావు మాట్లాడుతూ సామాజిక సేవకు గుర్తింపుగా జాతీయస్థాయి పురస్కారాలు అందుకోవటం జరిగిందని, పురస్కాలు రావటం పట్ల ఆనందంగా ఉందని, బాధ్యతను మరింత పెంచిందన్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలో 2015లో ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని, త్వరలో స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని దాతల సహాయ సహకారాలతో ఏర్పాటు చేస్తున్నామని మద్దాళి తెలిపారు. జాతీయ పురస్కారాలు అందుకున్న మద్దాళి మాధవరావును పలువురు పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు, సాహిత్య సంస్థలు, కళా సంస్థలు అభినందనలు తెలియజేశారు.

## సి.పి.యస్.విద్యార్థుల విజయకేతనం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఒంగోలు విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్స్ నిర్వహించిన అగాన్ జిల్లాస్థాయి అబాకస్ కాంపిటీషన్స్‌లో సి.పి.యస్. విద్యార్థులు అడక అపూర్వ, సీనియర్స్ స్థాయి -1 విభాగంలో మొదటి బహుమతి సాధించింది. గవదకట్ల ఈశ్వర్ సీనియర్ స్థాయి-ఐ ఐ విభాగంలో రెండవ బహుమతి సాదించాడు. బహుమతులు



సాదించిన విద్యార్థులు అడక అపూర్వ, గవదకట్ల ఈశ్వర్‌ను అభినందించిన వారిలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎన్.చంద్రశేఖర్, డైరెక్టరు ఎన్.విద్యాపవన్, అకడమిక్ అడ్వైజర్ హనుమంతరావు, హెడ్ మాష్టరు వీరాస్వామి, అకడమిక్ ఇన్‌చార్జి పి.కోటేశ్వరరావు, బి.అనసూయ తదితరులు ఉన్నారు.

## పేదల భూములు వారికే ఇప్పించాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఎవరూ కొనకకూడని, అమ్మకూడని పేదల భూములు పెత్తందారుల సాగులో ఎలా ఉన్నాయి అనే విషయాన్ని రెవిన్యూ అధికారులు విచారించి పేదలకు ఇప్పించాలని సి.పి.యం.మండల కార్యదర్శి పి.వెంకట్రావు డిమాండ్ చేశారు. ముప్పావారిపాలెం పేదలు, దళితులకి 1977లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి ఇచ్చిన భూములను కౌలు పేరుతో అడిగినప్పుడు తులమో, పలమో ఇస్తూ వచ్చిన పెత్తందారులు ఇప్పుడు మీ భూములు కావనడం అన్యాయమన్నారు. సోమవారం తహశీల్‌దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపిన అనంతరం తహశీల్‌దారుతో మాట్లాడగా పరిష్కారం చేస్తామన్నారని వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూమి హక్కుదారులు బి.ప్రభాకర్, బి.సుబ్బారావు, రాధ, శేషమ్మ, పిచ్చయ్య, అంకమ్మరావు, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి : ఎస్సై కోటయ్య

పొదిలి ,మేజర్ న్యూస్ : తాసిల్దార్ కార్యాల వీధిలో రోజు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతుందని పలువురు ఎస్సై జి కోటయ్య దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఎస్సై తాసిల్దార్ కార్యాలయం సందర్శించి అక్కడ పలు వ్యాపారాలు చేసుకుంటున్న దుకాణాల దారులను పిలిచి మాట్లాడారు. దుకాణాల వద్ద అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని



హెచ్చరించారు. వాహనాలు ఒకరోజు కుడివైపు మరో రోజు ఎడమవైపు పార్కింగ్ చేసే విధంగా చూడాలని షాప్ యజమానులకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐలు నర్రాల వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు ,సిబ్బంది ఉన్నారు



## 'సిద్ధం' సభ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిలా నిలవాలి

### సిద్ధం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి నియోజకవర్గంలో మార్చి మూడో తేదీన జరగనున్న సిద్ధం సభ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి లాగా నిలవాలని అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. సింగరకొండ రహదారిలోని పార్టీ కార్యాలయ ఆవరణలో సోమవారం ఉదయం సిద్ధం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ మాట్లాడుతూ కొరిసపాడు మండలం గుడిపాడు సమీపంలో మార్చి మూడో తేదీన సిద్ధం భారీ బహిరంగ సభ జరగనుందన్నారు. ఇప్పటివరకు జరిగిన సిద్ధం సభలన్నింటిలో కల్లా భారీగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చి రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిలాగా నిలిచేలా సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు గుజ్జుల జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జ్యోతి హనుమంతరావు, పురపాలక సంఘం చైర్ పర్సన్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ పద్మేష్, నాగులపాడు సొసైటీ అధ్యక్షులు మానికొండ నాగరాజు, నాయకులు కార్యకర్తలు అనుబంధ విభాగాల నేతలు తదితరులున్నారు.

## తహసిల్దార్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారింది

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు తహసిల్దార్‌కార్యాలంలో జరిగిన అవినీతి అక్రమాలపై సబ్ కలెక్టర్ విద్యాధరికు పట్టణంలోని దూబగుంట ఎస్సీ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. కందుకూరు మండలం దూబగుంట లో సర్వేనెంబర్ 4,5 లో సుమారు 99 ఎకరాల గర్భ కంద్రిక భూమి ఉన్నది 2012 నుండి ఆ భూమినీ రెవెన్యూ రికార్డుల్లో ఆన్లైన్ చేయకుండా ప్రభుత్వం వారు నిలిపి వేసినారుఅని తెలిపారు.కందుకూరు ఇంచార్జ్ తాసిల్దార్ దానిలో 1.50 సెంట్లు భూమిని దూబగుంట గ్రామానికి చెందిన అత్తంటి శ్రీహరి నాయుడు పేరు మీద ఆన్లైన్ చేశారని ఫిర్యాదులో



పేర్కొన్నారు. ఈ అక్రమ అన్‌లైన్ నమోదులో రెవెన్యూ వారికి లంచం ఇచ్చి ఆన్లైన్ చేయించుకున్నారని అంతే కాకుండా అత్తంటి శ్రీహరి నాయుడు సర్వేనెంబర్ 110,11 లో సుమారు రెండు ఎకరాలు దాకా ఎస్సీ కులము వారికి చెందిన అసైన్మెంట్ భూమిని ఆక్రమించుకొని అనుభవిస్తున్నాడని సబ్‌కలెక్టర్‌కు తెలిపారు. పేదలకు చెందాల్సిన అసైన్మెంట్ భూములను అనుభవిస్తున్న శ్రీహరి నాయుడు వద్ద నుండి ప్రభుత్వ వారు స్వాధీనం చేసుకొని, ఇంటి స్థలము లేని ఎస్సీ లకు ఇవ్వాలని సబ్ కలెక్టర్ ను కోరారు. సర్వేనెంబర్ 64,115/ఏ లో ఒక ఎకరం ప్రభుత్వ భూమిని దూబగుంట గ్రామానికి చెందిన బీమన శంకరయ్య ఆక్రమించుకొని అనుభవిస్తున్న అతనిపై రెవెన్యూ కార్యాలయంలో అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని సబ్‌కలెక్టర్‌కు తెలిపారు. ఈ సర్వే నెంబర్ లో 7 సెంట్లు స్థలాన్ని ఏడు లక్షల రూపాయలకి అత్తంటి శ్రీహరి నాయుడు రియల్ ఎస్టేట్ చేసి విక్రయించాడని, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని విక్రయాలు చేస్తున్న వీరిపై చర్య తీసుకోవాలని, వారిద్దరు అనుభవిస్తున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేదలైన దళితులకు ఇవ్వాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో దూబగుంట గ్రామానికి చెందిన దళితులు పల్నాటి చెన్నయ్య, బండి భగత్ సింగ్, తుమ్మ వేణు, మేళం శివాజీ పాల్గొన్నారు.

## రామాయణ కంద్రిక బీసీ కాలనీలో నెలకొన్న నీటి సమస్య

పొదిలి,మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని మాదా లవారి పాలెం గ్రామంలోని రామాయణ కంద్రిక బిసి కాలనీలో గత కొంత కాలంగా తీవ్ర నీటి సమస్య నెల కొంది. దీంతో పలువురు మహిళలు



మాదాలవారిపాలెం సచివాలయ కన్వీనర్ గుంటూరి నాగిరెడ్డి,సొసైటి అధ్యక్షులు అనికాళ్ళ ఈశ్వర్‌రెడ్డిల దృష్టికి తీసుకొచ్చారు.దీంతో వెంటనే స్పందించిన వారు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసి సమస్యను పరిష్కరించారు.నీటి సమస్య పరిష్కరించిన గుంటూరి నాగిరెడ్డి,అనికాళ్ళ ఈశ్వర్‌రెడ్డిలకు రామాయణ కంద్రిక బిసి కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదలకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణిచేయాలి

### – రేషన్ డీలర్ల సమావేశంలో తహసిల్దార్ మహమ్మద్ జియా

పొదిలి,మేజర్‌న్యూస్: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని తహసిల్దార్ మహమ్మద్ జియా కోరారు.సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల డీలర్లతో ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పేదలకు ఎండి యుల ద్వారా సకాలంలో రేషన్ సరులను పంపిణీ



జరిగేలా చూడాలని ఆదేశించారు.అలాగే పాఠశాలలకు మధ్యాన్న భోజన పథకానికి ఎండియుల ద్వారా సరుకులు సకాలంలో పంపిణీ చేయడంతో పాటు జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు రాగిపిండి,బెల్లంను అందించాలని పేర్కొన్నారు.సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి డేవిడ్,డీలర్లు రత్నం,పౌలు,షేక్ ఖాదర్‌బాషా,బుజ్జి,చిన్న మట్ట,షేక్ కరిముల్లా,అంజిరెడ్డి,అనిల్,మస్తాన్‌వలి,అశోక్,షరాబు సత్యం, ఎయ్యావుల మహేష్,ఎండియులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం తహసిల్దార్ మహమ్మద్ జియాను మండల డీలర్లు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## అమృత్ భారత్ రైల్వే స్టేషన్ ప్రారంభ వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ అమృత్ భారత్ రైల్వే స్టేషన్‌ల శంకుస్థాపన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభ వేడుక గిద్దలూరు రైల్వే స్టేషన్‌లో పాల్గొన్న జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ వలీ, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి,గిద్దలూరు అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాదుళ్ల, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు కే.ప్రవీణ్ గౌడ్, నియోజక వర్గ ఎస్సీ మోర్చ ఇంచార్జి బండారు జయ ప్రసాద్,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, సీనియర్ నాయకులు శివ పురం రవి, నియోజక వర్గ గరిబ్ కళ్యాణ్ అన్న యోజన ఇంచార్జి కమలా పాటి చంద్ర మోహన్, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్.కాసులు పాల్గొన్నారు.

# పేద ప్రజలే నాకు అండ దండ

## మార్కాపురం మాజీ శాసనసభ్యులు నారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో కందుల మల్లారెడ్డి కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కందుల మల్లారెడ్డి కాలనీవాసులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, కందుల వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ కందుల మల్లారెడ్డి కాలనీ స్థలాలు గతంలో తమ కుటుంబ సొంత స్థలాలను పేదలకు కేటాయించామని ఇక్కడి ప్రజలు తమ సొంత మనసులని గుర్తు చేశారు. తన జీవిత లక్ష్యాలు రెండే అని మొదటి మొదటిది వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం, రెండవది మార్కాపురం ప్రత్యేక జిల్లా చేసి సమృద్ధిగా మార్కాపురం నియోజకవర్గంను అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈసమావేశంలో మల్లారెడ్డి కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్టూరు మండలం వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా కన్నెగంటి



మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కన్నెగంటి శ్రీనివాసరావు, అర్వపల్లి కౌశిక్ లు నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆమోదించినట్లు మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యక్షులుగా మార్టూరు కు చెందిన చెరుకూరి అంజిబాబు(మార్టూరు), గుడివాడ సుబ్రహ్మణ్యం(మార్టూరు), కార్యనిర్వాహక కార్యదర్శులుగా అర్వ శ్రీనివాస రావు (వలపర్ల), తిరువీధుల మస్తాన్ రావు(కోలలపూడి), అర్వపల్లి సురేంద్ర (మార్టూరు), కార్యదర్శిలుగా మారం సాయికుమార్ (మార్టూరు), గట్టా మానదీరావు,అర్వపల్లి మల్లికార్జున రావు లు నియమితులయ్యారని పేర్కొన్నారు.







# అండగా ఉండి గెలిపిస్తే వలసలు లేకుండా చేస్తా

**టీడీపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం**

**వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలి**

**కనిగిరి టీడీపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్: టీడీపి అధికారంలోకి వస్తే కనిగిరిలో నిమ్జ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వలసలు నివారించ వచ్చునని మాజీ ఎమ్మెల్యే టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. రా...కదలిరాలో చంద్రబాబు సైతం హామీ ఇచ్చినట్లు చెప్పారు. బెంగుళూరులో కనిగిరి ప్రాంత వాసుల ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో ఫార్మా హబ్‌ను ఏర్పాటు చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. నిమ్జ్, ఫార్మా హబ్ వస్తే ఉద్యోగ, ఉపాధి కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ఒక్క ఛాన్స్ అని జగన్‌కు అవకాశం ఇస్తే అన్ని విధాలా మోసపోయామని తెలిపారు. మరోసారి మోసపోతే మనల్ని మనం మోసం చేసుకున్నట్లేనని అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే స్థానిక సమస్యలపై అవగాహనతో పాటు సాధించాలనే సంకల్పం ఉండాలని అప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు. తనపై నమ్మకంతో మొదటి జాబితాలో అభ్యర్థిగా ప్రకటించడం హర్షణీయం అన్నారు. అందరూ అండగా ఉండి ఆశీర్వదిస్తే కనిగిరిలో టీడీపీ జండా ఎగురవేద్దాం అని అన్నారు. టీడీపి పాలనలో జరిగిన అభివృద్ధి తప్పా వైసీపి పాలనలో సూన్యమని చెప్పారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే టీడీపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సీ.ఎస్.పురం, హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి మండలపార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ఎస్.తిరుపతిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, కనిగిరి పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, నాయకులు జి.వెంకట్రామరాజు, బోయళ్ళ నారాయణరెడ్డి, బైరెడ్డి జయరామిరెడ్డి, మన్నేపల్లి శ్రీనివాసులు, బొబ్బూరి రమేష్, చెరుకుపల్లి వెంకటరెడ్డి, పాలకొల్లు వెంకటరెడ్డి, మిరియం లక్ష్మీనారాయణ, ముత్యాల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ప్రతీ అర్జీను కచ్చితంగా పరిష్కరించాలి

**'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్'లో అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్పందనలో వచ్చిన ప్రతి అర్జీ కచ్చితంగా పరిష్కారమవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో 170కి పైగా అర్జీలు వచ్చాయన్నారు. ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసేలా అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అర్జీలను పరిష్కరించడంలో ఉన్నత ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ చెప్పారు. అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా సహేతుకంగా పరిష్కరించాలని ఆయన అన్నారు. పరిష్కరించలేని సమస్యలను అర్జీదారులకు స్పష్టంగా వివరించాలన్నారు.

కొన్ని అర్జీలను పరిశీలిస్తే....

1.కనిగిరి మండలం తుమ్మగుంట గ్రామం నుంచి వి.శివకృష్ణ ఫోన్ చేశారు. సర్వే నెం.247/3లోగల తమ భూమి వేరే వ్యక్తుల పేరు మీద ఆన్లైన్ చేశారని, తమకు న్యాయం చేయాలని కలెక్టర్ను కోరారు. ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని కనిగిరి మండల తహశీల్దారు ఆయన ఆదేశించారు. కనిగిరి మండలం పునుగోడు గ్రామం నుంచి ఎం.సుబ్బారెడ్డి ఫోన్ చేశారు. సర్వే నెం.272/7కు సంబంధించిన భూమి ఆర్.డి.ఓ. కోర్టులో ఉందని, ఫైనల్ నోటీసు కూడా ఇచ్చారని తహశీల్దార్ రిపోర్టు పెండింగ్ ఉందని త్వరగా ఇప్పించాలని కలెక్టర్ను కోరారు. ఈ సమస్యను పరిష్కరించాలని కనిగిరి మండల తహశీల్దార్ను ఆయన ఆదేశించారు.

2. ముండ్లమూరు మండలం వేంపాడు గ్రామం నుంచి వి.హనుమంతరావు ఫోన్ చేశారు. సర్వే నెం.26/10లో గల భూమి వివరాలు ఆన్లైన్లో తొలగించారని తమకు న్యాయం చేయాలని కలెక్టర్ను కోరారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఆర్.డి.ఓ.ను కలెక్టర్ ఆదేశించారు.

3. కంభం నుండి డి. హైమతుల్లా ఫోన్ చేశారు. ఇంటి నెం.2-102(ఏ)కు సంబంధించిన భూమిని ఆక్రమించి రెండంతస్థుల భవనం నిర్మించారని ఎటువంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేని ఇంటికి పన్ను కేటాయిస్తున్నారని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, ఝాన్సీ లక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన ట్రిబుల్ ఐటి విద్యార్థులు

**సరైన వసతులు, సౌకర్యాలు లేవు**

**సరిపడా త్రాగు నీరు ఉండదు, నాణ్యమైన భోజనం పెట్టరు**

**కళాశాల వద్ద విద్యార్థినీ, విద్యార్థులు ఆందోళన**

**కళాశాలను సందర్శించిన దామచర్ల జనార్ధన్**

**టిడిపి అధికారంలోకి వస్తే కళాశాలలో మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ట్రిబుల్ ఐటీ విద్యార్థులు రోడ్డెక్కారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ట్రిబుల్ ఐటీ కళాశాలకు చేరుకున్నారు. విద్యార్థులతో మాట్లాడారు. వారి కళాశాలలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం.... విద్యార్థులు ఆవేదన**

ఫీజులు కడుతున్నా కళాశాలలో సరైన వసతులు లేవని విద్యార్థులు, విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేశారు. రూంలో పరిమితికి మించి విద్యార్థులను ఉంచడం, సరైన బాత్ రూములు కూడా లేవు. దీంతో నానా ఇబ్బందులకు గురౌతున్నామని దామచర్ల ముందు విద్యార్థులు వాపోయారు.

**విద్యార్థుల అవస్థలు పట్టించుకోరా...?: దామచర్ల**

ట్రిబుల్ ఐటీ విద్యార్థులు ఇన్ని అవస్థలు పడుతుంటే యంత్రాంగం, పాలకులు పట్టించుకోరా అని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే రూములో 30 మంది విద్యార్థులు ఉంచడం, నాలుగు బాత్ రూములే వాడుకోఉండటంతో విద్యార్థులు నరక యాతన పడుతున్నారని దుయ్యబట్టారు. సైకో పాలనలో విద్యావ్యవస్థ సర్వనాశనం అయ్యింద న్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ట్రిబుల్ ఐటీ కళాశాలలో మెరుగైన వసతులు కల్పిస్తామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తామని దామచర్ల హామీ ఇచ్చారు.



# ప్రజా ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం : ఎస్పీ పరమేశ్వరరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ :స్పందన ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ జరిపి సత్వరమే న్యాయం అందేలా చూడాలని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల ముఖాముఖీ మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సమగ్రముగా అడిగి తెలుసుకున్నారు. వాటిని చట్టపరిధిలో సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఆ ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన న్యాయం అందించేలా కృషి చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ యం.కిషోర్ బాబు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ వి. శ్రీనివాస రావు, ఒంగోలు దిశ డిఎస్పీ సిహెచ్ శ్రీనివాస రావు, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాలంటరీ సేవలు అభినందనీయం

**- ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి -**



హనుమంతుడిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం వాలంటరీలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శమని అన్నారు వాలంటీలకు సేవ మిత్ర సేవ రత్న పుష్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థతోనే అభివృద్ధి సాధ్యమనే దృఢసంకల్పంతో ఏర్పాట్లు చేసినట్లుగా తెలియజేశారు. వాలంటీర్లు మరింత ఉత్సాహంతో ప్రజలకు ప్రభుత్వానికి వరుదుల్లా పనిచేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మన అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు గిప్టుగా ఇవ్వాలని అందుకోసం అందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయాల్సిన బాధ్యత వాలంటీర్లదేనన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డి మరలా సీఎం కావాలని చెప్పారు క్షేత్ర స్థాయిలో పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.లలిత, ఏవో కృష్ణారావు, ఈఓఆర్‌డి షరీఫ్, మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి, ఎస్సీ సెల్ గురు ప్రసాద్, సచివాలయ కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచ్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నందనవనం ఎంపీటీసీ నారాయణస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# టిడిపి గెలుపుకు కృషి చేయాలి

**- 17వ డివిజన్‌లో కాపు నేతలు టిడిపిలోకి చేరిక**

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికిన దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కృషి చేయాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సూచించారు.

సోమవారం నగరంలోని 17వ డివిజన్‌లోని రాంనగర్‌కు చెందిన కాపు యువత బడే ఆదిత్య, పి. అనిల్ కుమార్, పి. పవన్ కుమార్, వి. నాగ సాయి, కే.యశ్వంత్ తదితరులు టీడిపిలోకి చేరారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండారు మదన్, బూత్ ఇంచార్జి అన్నం అంజమ్మ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపాకు రోజులు దగ్గర పడ్డాయి: చైర్మన్ నారపుశెట్టి

**టిడిపితోనే అభివృద్ధి - గోరంట్ల**

**దర్శిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రం వైకాపా అధికారం చేపట్టిన తర్వాత వ్యవస్థలన్నిటిని నాశనం చేశారని, వైసిపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. నగర పంచాయతీలో అభివృద్ధి పనులకు టిడిపి నాయకులు, హర్షిణి విద్యా సంస్థలు అధినేత గోరంట్ల రవి కుమార్‌తో కలసి చైర్మన్ పిచ్చయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అవినీతి రాజ్యం ఎలుతుందని అన్నారు. లిక్కర్, ఇసుక మాఫియా ఆగడాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో మద్య నిషేద్దాం చేస్తానని చెప్పి మహిళలు చేత ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధం చేయక పొగ కల్తీ మద్యంతో ప్రజలు ప్రాణాలు తో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. 70శాతం పూర్తి అయిన పోలవరం ప్రాజెక్టను రివర్స్ టెండరింగ్ పేరు తో ఆటకెక్కించారని అన్నారు. చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం అని గోరంట్ల రవి కుమార్ అన్నారు. నగర పంచాయతీలోని 4వ వార్డు ఎస్‌సి కాలనీలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు గర్నేపుడి స్టీవెన్, తలారి కోటయ్య, కలవకొలను చంద్రశేఖర్ బాబు, ఎఈ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జి.సి.గురవయ్య, కౌన్సిలర్లు దారం సుబ్బారావు, రామ గిరి, దినకర్, రంగా, నాయకులు సంగా తిరుపతిరావు, యాదగిరి వాసు, కనకం సైదా, వీర నాగిరెడ్డి, అనిల్, బత్తుల శ్రీనాథ్, అంజి నాయుడు, పత్తిపాటి తదితరులు పాల్గొన్నారు.

# తాజ్ కృష్ణ హొటల్‌లో

## నెప్పల సుబ్బారాయుడు దంపతులకి సన్మానం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ప్రవాస భారతీయులు శ్రీ నెప్పల సుబ్బారాయుడు శారద దంపతులను సోమవారం నాడు హైదరాబాదులోని హొటల్ తాజ్ కృష్ణలో ఘనంగా సన్మానించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం చోకూరుపాడు శ్రీ వేణుగోపాలస్వామి సాంస్కృతిక ఉన్నత పాఠశాల హుజోత్సవ కమిటీ సభ్యులు ఆయన కలిసి పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి శ్రీ నెప్పల సుబ్బారాయుడు దంపతులు పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న లేకపోవడం వల్ల ఆయన తోటి విద్యార్థులు నాటి స్నేహితులు ఆప్తులు అమెరికా నుండి హైదరాబాదు రాగానే హొటల్ తాజ్‌లో కలిసి ఆనాటి విశేషాలు అనుభవాలను నెప్పల కుటుంబ సభ్యులతో పంచుకున్నారు.

ఆనాటి జ్ఞాపకాలతో పాటు పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కురుక్షేత్రంలో అర్జునుడు లాంటి వ్యక్తి జగన్

**వైకాపా శ్రేణులకు బూచేపల్లి పిలుపు**



దర్శి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గం పరిధిలోని మేదరమెట్ల వద్ద మార్చి 3న సియం జగన్ మోహన్ రెడ్డి సిద్ధం సభ జరగనుంది. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో కూడ పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడాని ఎస్‌సి, ఎస్‌టి, ముస్లిమ్ మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తి జగన్ అని కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడు లాంటి వ్యక్తి జగన్ అని అన్నారు. పాద యాత్రలో ఇచ్చిన హామీల ను నేర వేర్చడం జరిగిందన్నారు. సిద్ధం సభ కు 20నుండి 25వేల మంది హాజరు కావాలని కోరారు. జడ్‌పి ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఇచ్చిన, చెప్పిన మాట నేర వేర్చిన ముఖ్యమంత్రులో రాజశేఖర్ రెడ్డి తర్వాత జగనేనని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, యువతి, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకాలన్న జగన్‌తోనే సాధ్యం అన్నారు. ముందుగా సిద్ధం సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**ప్రతీ డివిజన్‌లో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి - నియోజకవర్గ సమన్వయ కమిటీతో దామచర్ల**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సూచించారు. నగరంలోని నియోజకవర్గం టీడీపీ కార్యాలయం నందు ఒంగోలు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు అధ్యక్షతన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో జనార్ధన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలు, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి ఏవిధంగా తీసుకెళ్లాలని, గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ప్రతి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ప్రచారం మొదలు పెట్టాలని, ప్రతి డివిజన్లో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, వైవి సుబ్బారావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, నల్లమోతు బాలగంధదర్, టీవీ శ్రీరామమూర్తి, కొల్లిపల్లి సురేష్, కే. కుసుమకుమారి, పొదిలి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జిలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు: జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో ఎన్నికలను ప్రశాంతమైన వాతా వరణంలో జరిగేలా కట్టుది ట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి అన్నారు.కనిగిరి పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంను సోమవారం సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కనిగిరి నియోజకవర్గం తో పాటు జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేస్తామని, అవసరమైతే ఆ ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో అసెంబ్లీ ,స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికల్లో ఆయా పోలింగ్ బూత్ లలో జరిగిన హింసాత్మక ఘటనలు ఆధారంగా అక్కడ ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఓటర్లు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకునేలా చర్యలు చేపడతామన్నారు. కనిగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా మున్సిపల్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి ట్రాఫిక్ పరిష్కరిస్తామని చెప్పారు. కనిగిరి సబ్ డివిజన్‌లో పోలీసు సిబ్బంది భర్తీ కి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో డీఎస్పీ ఆర్.రామరాజు, కనిగిరి, పామూరు, కొండేపి సీఐలు దాసరి వెంకటేశ్వరావు, రాములు నాయక్, పాండురంగారావు, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో వాల్మీకి సేవా సమితి వారు ఏర్పాటు చేసిన శ్రీ వాల్మీకి విగ్రహాన్ని వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పండితులు ఆశీర్వదించి శేష వస్త్రంతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జెడ్పిటిసి సభ్యులు గుంటక తిరుపతి రెడ్డి,మడతల కస్తూరిరెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, కౌన్సిలర్లు శ్రీరామ్ సతీష్, మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సిద్దారెడ్డి, సిరుపా గోవర్ధన్ రెడ్డి, బి.పిచ్చిరెడ్డి, మాలకొండయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 4 లోపు 'పిఎం విశ్వకర్మ' పథకంలో పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పి.ఎం విశ్వకర్మ పథకంలో పెండింగ్ దరఖా స్తులను మార్చ్ 4వ తేదీలోగా క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం ఆయన మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి.డి.ఓ.లు, ఇంజినీరింగ్ అసిస్టెం ట్లు, వార్డు ఎమినిటీస్ సెక్రటరీలతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. పి.ఎం. విశ్వకర్మ దరఖాస్తులు గ్రామ సర్పంచ్ల లాగిన్లలో పెండింగ్ ఉండ దంతో ఇవి త్వరగా క్లియర్ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశిం చారు. మున్సిపాలిటీలలో కమిషనర్లు కూడా వీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. వచ్చే నెల 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఎం.ఎస్.ఎం.ఈ. సర్వేలను ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమినిటీస్ సెక్రటరీలతో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సుమారు 91 వేల యూనిట్లు ఉండగా 590 మందితో ఈ సర్వే నిర్వహించాల్సి ఉన్నందున తగిన ప్రణాళిక అవసర మని చెప్పారు. లీగల్ మెట్రాలజీ విధుల నిర్వహణకు అవసరమైన శిక్షణ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఇచ్చినందున తనిఖీలు నిర్వహించి ఆ వివరాల ను ఎప్పటికప్పుడు యాప్లో అప్లోడ్ చేయాలని వారిని కలెక్టర్ ఆదేశించారు.

## సిద్ధం సభకు కార్యకర్తలు సంసిద్ధం కావాలి

**- వైసిపి ఇన్చార్జి దద్దాల**



కనిగిరి ,మేజర్ న్యూస్ :మార్చి మూడవ తేదీన మేదరమెట్ల లో జరగనున్న సిద్ధం సభకు కనిగిరి నియోజకవర్గం నుండి నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కనిగిరి నియోజకవర్గం వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ పిలుపు నిచ్చారు .కనిగిరి వైసిపీ కార్యాలయంలో సోమవారం సిద్ధం సభకు సంభందించి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సిద్ధం సభలతో వైసీపీ శ్రేణుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్సాహాన్ని నింపుతున్నారని అన్నారు. ఇందుకు నిదర్శనమే సిద్ధం మొదటి సభలో సుమారు మూడు లక్షల మంది,రెండవ సభలో 5 లక్షల మంది, మూడవ సభలో సుమారు 8 లక్షలపై వైసీపీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారని తెలిపారు. నాల్గవ సిద్ధం సభకు కనిగిరి నియోజకవర్గం నుండి సుమారు 15 వేలకు పైగా హాజరయ్యేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.అధినాయకత్వం 300 బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ప్రతి గ్రామపంచాయతీ నుండి నాయకులందరూ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలను తీసుక రావాలని కోరారు.ఈ సందర్భంగా సిద్ధం సభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల ,కనిగిరి జడ్పిటీసి సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరి రెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి, హెచ్ఎమ్‌పాడు ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి,మాజీ సింగల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి, కటికల వెంకటరత్నం, సిఎస్పురం, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు బి వెంకటయ్య ,వై శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గం వైసీపీ మహిళా కన్వీనర్ తమ్మినేని సుజాత, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, కోఆప్షన్ సభ్యులు గూడూరు లింకన్, చింతం శీను, రామనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎస్.సతీష్, పిఏడుకొండలు, సర్పంచులు, బాబు,కేశవ్, నాగార్జున రెడ్డి, నారాయణరెడ్డి, వెంకట య్య, వైసీపీ నాయకులు సిద్ధారెడ్డి, గోపాల్ రెడ్డి, రమణారెడ్డి, విలియం, ఎంపీటీసీ నాగేశ్వరరావు, డేవిడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ బాషా, వైసిపి నాయకులు పిచ్చిరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, సిఎస్పురం నాయకులు వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు బొర్రాజు రమణ, ఆరు మండలాల జేసిఎస్ కన్వీనర్లు, గృహసారథులు నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాధ్యం: బూచేపల్లి





తాళ్లూరు, మేజర్‌న్యూస్ : వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డిని మరలా ముఖ్య మంత్రిని చేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచే పల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద రెడ్డి అన్నారు. మండలంలోని వెలుగు వారి పాలెంలో మన ఊరికి..మన శివన్న కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. గ్రామంలో కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 90 శాతం పైగా సీఎం అమలు చేశారన్నారు.త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలలో శివప్రసాద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.దర్శి ఇన్ ఛార్జ్ ,మాజీ ఎమ్మెల్యే శివ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అన్ని విధాల అండగా ఉంటానన్నారు. నేను గెలిచిన మీలో ఒకడిగానే ఉంటానన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి కార్యకర్తను కలుపుకొని నియోజకవర్గంలో మరోసారి పార్టీ జెండా ఎగురవేద్దామన్నారు. సాధారణ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థతో అన్ని సేవలు ఇంటి వద్దనే అందుతున్నాయన్నారు.జగన్ మోహన్ రెడ్డికి రోజు రోజుకూ ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి టీడీపీ, జనసేన పార్టీల నాయకులు అవాకులు,చవాకులు పేలుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి ,మాజీ ఎంపీపీ పోశం మధుసూదనరెడ్డి, మండల వై కాపా పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ ఐ. వెంకటేశ్వరరెడ్డి,రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి ఐ వి సుబ్బారెడ్డి, సర్పంచ్ లు కోట శివలక్ష్మీ వెంకట రామిరెడ్డి, చిమాట సుబ్బారావు, మందా శ్యాంషన్, ఎంపీటీసీ అనపర్తి పుల్లమ్మ యోహాను,జేసిఎస్ కన్వీనర్ వై.శ్రీనివాస్ రెడ్డి,గుంటి గంగ భవాని ఆలయ చైర్మన్ కొసన గురు బ్రహ్మం, సొసైటీ చైర్ పర్సన్లు కుమ్మిత జయ రామిరెడ్డి, వై.యల మంద రెడ్డిమాజీ ఎంపీపీ కోట రామిరెడ్డి, మాజీ, సొసైటీ మాజీ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ పులి ప్రసాదురెడ్డి, జిల్లా యూత్ వింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి నాగ మల్లేశ్వరరెడ్డి,జిల్లా పార్లమెంట్ యూత్ ప్రధాన కార్యదర్శి జక్కల రామ కృష్ణ, సొసైటీ మాజీ డైరెక్టర్ గువ్వల వెంకట శ్రీనివా సులు రెడ్డి,నాయకులు యోగిరెడ్డి పాల్గొన్నారు.

# దళితుల భూములు ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: దళితులకు చట్టబద్ధంగా ప్రభుత్వం మంజూరు చేసినటువంటి పట్టా భూములను అక్రమంగా కాజేస్తున్నటువంటి ఆక్రమ దారులపై చర్య తీసుకోవాలని ఆంధ్రప్ర దేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్ కు సోమవారం స్పందనలో వినతి పత్రం అందజేశారు .సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెదచె ర్లోపల్లి మండలం పెదయిర్ల పాడు పంచాయతీ పరిధిలోని మెట్లవారి పల్లి కోదండరాంపురం గ్రామానికి చెంది న 22 మంది దళితులకు 1994లో ప్రభుత్వం షెడ్యూల్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్ ప్రకాశం జిల్లా భూముల కొనుగోలు పథకం కింద ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు చొప్పున 22 మందికి 44 ఎకరాల భూమిని గ్రామ సర్వేనెంబర్ 1101, 1129 1106, 1104 నెంబర్లలో పంపిణీ చేశారని తెలిపారు.ఈ భూమిలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆరు బావులు కూడా తొవ్వించారని ఈ భూమిపై వ్యవసాయం చేసుకొని బతుకుతున్న పేదలకు ప్రకృతి సహకరించకపో వడంతో బావులు ఎండిపోవడంతో ఈ భూముల్లో వ్యవసాయం చేసి దిగుబడి రాక ఇబ్బంది పడుతున్న క్రమంలో స్థాని క కొంతమంది దళారులు కౌలు పేరు తోటి రాయించుకొని ఈ భూమిని లబ్ధిదారులతో సంబంధం లేకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించారని చెప్పా రు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయా లని డిమాండ్ చేశారు.తిరిగి దళితుల భూమి దళితులకు అప్పజెప్పేలాగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల పెద బాలయ్య,ఎర్రగుంట్ల చిన్న బాలయ్య,ఎర్రగుంట్ల నారాయణ, స్థానిక దళితులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీలో జయంత్ బాబు





మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం కొష్టాలు సెంటర్ నందు బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమము మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో జరిగినది. గ్రామంలో ప్రతి ఇంటికి సంత నూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే టిడిపి పార్టీ అభ్యర్థి విజయ్ కుమార్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ తెలుగుదేశం పార్టీ శ్రేణులతోవెళ్లి టిడిపి పార్టీ ప్రవేశపెట్టబోయే మేనిఫెస్టోలోని పథకాలను గురించి వివరిస్తూ, కరపత్రాలను అంద చేశారు. రాష్ట్రం బాగుపడాలంటే, ప్రజలు సంతోషంగా ఉండాలంటే, యువతకు ఉద్యోగాలు రావాలంటే, వృద్ధులకు ఆసరాగా ఉం డాలంటే, రైతులు సుభిక్షంగా ఉండా లంటే, రేపు జరగబోయే ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతనూతల పాడు నియోజకవర్గానికి దేశం పార్టీ అభ్యర్థిగా నిలిపిన బిఎన్ విజయ్ కుమార్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని గ్రామస్తులను కోరారు. కార్యక్ర మంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, అడకా స్వాములు, వెల్లంపల్లి ఎంపీటీసీ భవాని, సీతారాంపురం గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ హరి కుమార్, గ్రామ సర్పంచ్ మండవ శివ నందరావు, ఉప సర్పంచ్ తొర్రికొండ కిరణ్, యూనిట్ ఇన్చార్జి మండవ గోపిచంద్, బూత్ కన్వీనర్ కోమటి నేని ప్రసాద్ రావు, లక్కం రాజు వెంకటేశ్వ రరాజు, వత్సవాయి పొలం రాజు, కల్లేపల్లి సీతారామరాజు, కాకర్లపూడి రామరాజు, పారేళ్ల నాగరాజు, పారెళ్ళ చిరంజీవి, వెంకట్రావు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి: జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్ : జిల్లాలోని పోలీస్ కార్యాలయం స్టేషన్ల స్థితిగతు లు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయి లో పరిశీలించడంలో భాగంగా మంగళ వారం కనిగిరి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంను జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. అనంతరం కనిగిరి డిఎస్పీ, సీఐలు, ఎస్సైలతో సమావేశం నిర్వహించి సబ్ డివిజన్ లోని పోలీస్ సర్కిళ్లు, స్టేషన్లు వివరాలు, వాటి పరిధిలో ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయి, సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు, నేర నియంత్రణ, నేరాల ఛేదన, శాంతి భద్రతల పరిరక్షణ, గత ఎలక్షన్ సంబం ధించి ఎలాంటి నేరాలు, సంఘటనలు జరిగాయి తదితర అంశాలపై పోలీస్ స్టేషన్ల వారీగా పోలీస్ అధికారులను ఎస్పీ ఆరా తీసి పలు సూచనలు తెలి యజేసారు. పెండింగ్ కేసులను సత్వర మే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని, మర్డర్, పోస్కో/రేప్ వంటి గ్రేవ్ కేసులలో దర్యాప్తు వేగాన్నిపెంచి సరైన సాక్ష్యాధారాలు సేకరించి నేరస్థులకు శిక్ష పడేలా కృషి చెయ్యాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియం త్రణకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహి ంచాలని, పెట్రోలింగ్/బీట్స్ ముమ్మరం చేయాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల జరగకుం డా గట్టి చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ క్రమబద్దీకరణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున సబ్ డివిజన్ అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గ్రామ సందర్శ న చెయ్యాలని, గ్రామాల్లోని రాజకీయ నాయకులు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి అవగాహన కల్పించాలని, గ్రామాల్లో అశాంతి, అలజడులు, ఎలాంటి అల్లర్లు, సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రణాళిక బద్ధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ఎలక్షన్ కమిషన్ వారి మార్గదర్శకాలకు అనుసరిస్తూ ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కునేలా,ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ముగిసేలా పోలీస్ శాఖ తరుపున అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్‌లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాల న్నారు.విధి నిర్వహణలో వారు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ తెలి యజేశారు. అనంతరం కనిగిరి డిఎస్పీ కార్యాలయ ఆవరణలో మొక్క ను నాటి కార్యాలయ పరిసరాలను పరిశు భ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉం డేలా చూసుకోవాలని సూచించా రు.ఎ స్పీ వెంట కనిగిరి డిఎస్పీ ఆర్ రామ రాజు, కనిగిరి సిఐ వెంకటేశ్వర రావు, పామూరు సిఐ రామ నాయక్ , కొండెపి సిఐ పాండురంగారావు, సబ్ డివిజన్ ఎస్సైలు మరియు సిబ్బంది ఉన్నారు.

# పరీక్షల నిర్వాహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- మార్చి 1న ఇంటర్, 18న పది, ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రారంభం
- పరీక్షా కేంద్రాల్లో మౌళిక వసతులు
- సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక నిఘా, పోలీసు బందోబస్తు
- మీడియాతో ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ఇంటర్మీడియట్, పదవతరగతి, ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలపై సోమవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలను మార్చి 1 నుంచి మార్చి 20వ తేదీ వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఈ పరీక్షలకు 44,733 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరం 21,570 మంది, రెండవ సంవత్సరం 23,163 మంది ఉన్నారన్నారు. ఈ పరీక్షల నిర్వాహణకు జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలోని 5 సమస్యాత్మక కేంద్రాలలో ప్రత్యేక నిఘాతోపాటు అదనపు బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ పరీక్షలకు 69 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 69 మంది డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లను, 23 మంది కస్టోడియన్లను, 43 అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లను నియమించామన్నారు. అలాగే 3 సిట్టింగ్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రంలో 20 సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి మార్చి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ పరీక్షలకు 29,449 మంది హాజరవుతారన్నారు. ఇందులో రెగ్యులర్ పరీక్షలకు 14,800 మంది బాలురు, 14,649 మంది బాలికలు హాజరవుతున్నట్లు వివరించారు. సప్లమెంటరీ పరీక్షలకు 798 మంది బాలురు, 681 మంది బాలికలు హాజరవుతున్నారన్నారు. పదవతరగతి పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలోని 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. జిల్లాలో 6 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించామని, ఈ కేంద్రాలలో సి.సి. కెమెరాను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఓపెన్ స్కూల్ పరీక్షలు మార్చి 18వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి పరీక్షలకు 1,660 మంది, ఇంటర్మీడియట్ పరీక్షలకు 5,258 మంది హాజరవుతారన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వాహణకు 25 కేంద్రాలను, పదవ తరగతికి 9 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 27 నుంచి మార్చి 6వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వస్తున్నట్లు ఆయన చెప్పారు. టెట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 5 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను పరీక్షా కేంద్రాలలో కల్పిస్తున్నామని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు మాల్ ప్రాక్టీస్కు పాల్పడినా, పాఠశాలల యాజమాన్యాలు ఈ విధంగా ప్రేరేపించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్.ఐ.ఓ సైమన్ విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఐ.శ్రీనివాసరావు, డి.ఈ.ఓ బి. సుభద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జగన్‌కు రోజులు దగ్గర పడ్డాయి

- అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలంతా సిద్ధం
- బిజెపితోనే ప్రజాభివృద్ధి సాధ్యం
- ఒంగోలులో బిజెపి ప్రజా పోరు యాత్రలో యోగయ్య యాదవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జగన్‌కు రోజులు దగ్గర పడ్డాయి, అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారని భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ అన్నారు. ఒంగోలులో రెండో రోజు ప్రజా పోరు యాత్ర కొనసాగింది. నగరంలోని పలు ముఖ్య మైన కూడళ్ళలో మస్తాన్ దర్గా కృష్ణమందిర్, మంగమూరు రోడ్ జంక్షన్, గాంధీ రోడ్, నిర్మల్ నగర్, లాయర్ పేట సాయిబాబా గుడి కూడళ్ళలో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయాదవ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. ఓటు అనే ఆయుధంతో జగన్ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఒంగోలులో ఇప్పటికే మంచి నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నగాని పట్టించుకున్న నాథుడే లేడు. పేద ప్రజల అవసరాలు పట్టించుకోని ఈ వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్నీ రాబోవు సాధారణ ఎన్నికలలో చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రజలంతా ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సిగ్గెం శ్రీనివాసరావు, పి. దామో దర్, దనిశెట్టి రాము, రామాంజనేయులు, సంజీవ కుమార్ పూని లక్ష్మి, పద్మావతి.. జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ సీతారామయ్య, ప్రజపోరు కన్వీనర్ గుర్రం సత్యనారాయణ, మఠం పల్లి దుర్గేష్, చాపల హరికృష్ణ గుర్రం రంగనాథ్, తిరుమల, విజయ్, పేట్లూరి ప్రసా దరావు, కాటా రాధాకృష్ణ మూర్తి, కొఠారి సుధాకర యాదవ్, రాజు యాదవ్, మిరియం శ్రీనివాసరావు యాదవ్, రాజేష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## 13 మద్యం బాటిళ్లు స్వాధీనం



కనిగిరి, మేజర్‌న్యూస్: అక్రమంగా మద్యం తరలి స్తున్న ఒకరిని అదుపులోకి తీసుకొని మద్యం బాటిళు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై టి.త్యాగరాజు తెలి పా రు. వెలిగండ్ల మండలం కె.అగ్రహారం గ్రామానికి చెం దిన మాదాల నారాయణ కనిగిరి నుండి మద్యం బాటిళ్లు తీసుకెళ్తున్నారనే సమాచారం మేరకు ఎస్సై అదిపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 13 క్లాసిక్ బ్లూ విస్కీ 180 మిల్లీ లీటర్ల లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మాదాల నారాయణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుచెప్పారు.

## శాసనసభ్యులు, మాజీ శాససభ్యులుకు ఆత్మీయ సమావేశంలో సన్మానం

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలో సోమవారం నాయకులు,కార్యకర్తల ఆత్మీయ సమావేశం మరియు పరిచయ కార్యక్రమంలో మొదటిసారిగా కొనకనమిట్ల విచేయిసిన గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం సమన్వ యకర్త అన్నా రాంబాబుకి గజ మాలతో స్వాగతం పలికారు మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడు కొండలు, మండల కన్వనర్ మోరా శంకర్ రెడ్డి , ఎంపీపీ మోరబోయిన మురళి కృష్ణ యాదవ్, జిల్లా స్టూడెంట్ విభాగం నాయకులు సంజీవ్ రెడ్డి మండలంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అద్దంకి గడ్డ ను వైఎస్ఆర్సిపి అడ్డాగా చేద్దాం: వైసిపి ఇన్చార్జి హనిమిరెడ్డి

పంగులూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గం లో వైయస్సార్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించి అద్దంకి గడ్డను వైయస్సార్సీపి అడ్డాగా చేద్దామని అద్దంకి నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు.పంగులూరు మండలంలోని అలవలపాడు గ్రామంలో పల్లె పల్లెకు హనిమి రెడ్డి అన్న కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హనిమి రెడ్డి పాల్గొన్నారు.ముందుగా గ్రామానికి విచ్చేసిన హనిమి రెడ్డి కి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి హనిమిరెడ్డిపూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం , విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం గ్రామంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గం ఇంకా మరింత అభివృద్ధి చెందాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇన్చార్జి హనిమిరెడ్డి అన్నారు. త్వరలో జరగబోయే లిసిద్ధంలి సభకు ఊరు వాడ తరలి వచ్చి జగనన్నకుమద్దతు తెలపాలని కోరారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, మండల ఇంచార్జ్ బెజ్జం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ , మండల ప్రచార కమిటీ అధ్యక్షులు ఎల్వీ కృష్ణారెడ్డి, రమణారెడ్డి, బ్రహ్మారెడ్డి, , కొప్పెరపాడు ఎంపీటీసీ అజిల్ కుమార్, గాదె బ్రహ్మారెడ్డి, షేక్ ఖాసిం, పంగులూరు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు , సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వయంపు సురేష్ , పలు గ్రామాల నాయకులు వాలంటీర్లు , తదితరులు పాల్గొన్నారు.